**మహిళలకు 33 శాతం రిజర్వేషన్**



మెయిన్‌లో

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
సోమవారం | 09 మార్చి, 2026 | పేజీలు :08

# మహిళ లేనిదే మానవ మనుగడ లేదు

**ప్రజాపక్షం/కరీంనగర్:** సమాజంలో మానవ మనుగడకు సృష్టికర్త మహిళా అని, స్త్రీ లేనిదే మానవ మనుగడ లేదని, మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని మాజీ ఎంపీటీసీ సభ్యురాలు,భారత జాతీయ మహిళా సమాఖ్య కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గూడెం లక్ష్మి పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని బద్దం ఎల్లారెడ్డి భవన్ వద్ద ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యు ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మహిళా సమాఖ్య జెండాను గూడెం లక్ష్మి ఎగురవేశారు. మహిళలంతా కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో మహిళలకు కల్పించిన హక్కులు,చట్టాలు పాలకులు అమలు చేయాలని,మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి పాలక ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు మహిళల్లో ధైర్యాన్ని మన్నింపాలని, మహిళలకు కల్పించిన రిజర్వేషన్ల ను అమలు చేయాలని,రాజకీయ, సామాజిక,ఆర్థిక రంగాలలో వారికి ప్రాధాన్యత కల్పించి మహిళల్లో మనోధైర్యాన్ని నింపాలన్నారు. మహిళలు అధికారిక పదవుల్లో ఉన్నప్పటికీ పురుషుల పెత్తనం కొనసాగుతుందని దాన్ని నియంత్రించాల్సిన అవసరం ప్రభుత్వాలపై ఉందన్నారు. సమాజంలో నేటికి మహిళలపై అత్యాచారాలు,హత్యలు జరుగుతున్నాయని, వాటిని నియంత్రించడానికి చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం రోజురోజుకు వేగవంతం అవుతున్న తరుణంలో మహిళలు వాటిని అవగాహన చేసుకుని ముందుకు వెళ్లాలని, ఇంతటి పరిజ్ఞానం పెరిగిన నేపథ్యంలో కూడా వరకట్న వేధింపులు జరగడం దారుణమని, అత్యాచారాలకు గానీ, వేధింపులకు గానీ ఎవరైనా పాల్పడితే మహిళలు ధైర్యంగా ప్రతిఘటించాలని లక్ష్మి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యు) జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి బీర్ల పద్మ, జిల్లా సహాయ కార్యదర్శి కొట్టే అంజలి, కార్యవర్గ సభ్యురాలు నక్క కేతవ్వ, జిల్లా, నగర నాయకురాళ్లు కసిరెడ్డి, లతశ్రీ, ఎలిశెట్టి భారతి, శ్రీలత, గుమ్మడి సుజాత, తుమ్మ సుమ, మున్నీ, రజిత, శారద, గోపు విజయ,వినోద తదితరులు పాల్గొన్నారు.




## గోదావరిఖనిలో ఘనంగా
## అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు



**ప్రజాపక్షం/గోదావరిఖని:** మహిళలు లేనిదే ఈ సృష్టి లేదని, వారిని అన్నివిధాల గుర్తించి గౌరవించినపుడే అందరికి మంచి జరుగుతుందని రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ అన్నారు. ఆదివారం రాత్రి గోదావరిఖని ప్రధాన చౌరస్తా వద్ద అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఎమ్మెల్యే మక్కన్ సింగ్ సతిమణి మనాలి ఠాకూర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి అందరికి స్వీట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా రామగుండం నగరపాలక పారిశుద్ధ్య మహిళా కార్మికుల సేవలను ఎమ్మెల్యే అభినందిస్తూ వారిని శాలువాలతో సత్కరించారు. రామగుండం నియోజకవర్గంలోని మహిళలకు మహిళా దినోత్సవం శుభాకాంక్షలు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరపాలక మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటి మేయర్ పాతపల్లి ఎల్లయ్య, పలువురు కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# వైభవంగా నృసింహుని రథోత్సవం

**ప్రజాపక్షం/ధర్మపురి :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం జగిత్యాల జిల్లా ధర్మపురి క్షేత్రంలో జరుగుతున్న శ్రీ లక్ష్మి నృసింహ స్వామి, శ్రీ వెంకటేశ్వర స్వామి వారల వార్షిక బ్రహోత్సవాలలో ప్రధాన వేడుకైన స్వామివారల రథోత్సవం కార్యక్రమం ఆదివారం వేలాదిమంది భక్తజనం సమక్షంలో అత్యంత వైభవంగా జరిగింది. రథోత్సవం కార్యక్రమంలో భాగంగా మధ్యాహ్నం నుండి యాజ్ఞికులు కందాలై పురుషోత్తమ చార్యులు ఆధ్వర్యంలో అర్చకులు పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. అనం తరం శ్రీ యోగానంద, ఉగ్ర నృసింహ స్వామి, శ్రీరామ లింగేశ్వర స్వామి వారల ఉత్సవ మూర్తులను ప్రత్యేక పూజలనంతరం ఆలయం ముందు ప్రత్యేక పూలాంకరణ జరిపి సిద్ధంగా ఉన్న రథాలపై ఆసీనులు చేశారు. రథోత్సవంకు ముందు బలి హరణం కార్యక్రమం జరిపారు. ఈ సందర్భంగా వేలాదిగా తరలివచ్చిన భక్తులు దేవాలయం ముందు రథాలపై ఉన్న స్వామివారలను వరుస క్రమంలో దర్శించు కున్నారు. సాయంత్రం సమయంలో మేళాతాళాలతోదేవస్థానం ముందునుండి నందీచౌక్ వరకు కోలాహలం మధ్య రథాలను ఊరేగింపు జరిపారు. ఈ సందర్భంగా రోడ్డుకిరువైపులా భక్తులు నీరాజనాలతో మంగళహారతులు ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. కుంకుమ బుక్కాగులాలు చల్లుతూ భక్తులు చేసిన గోవిందా నామస్మరణలతో పట్టణం పులకించింది.రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ వేడుకలకు తరలివచ్చిన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధర్మపురి సిఐ ఎలపాటి రాం నర్సింహారెడ్డి, ఎస్ఐలు గురుక మహేష్,మిర్యాల రవీందర్, పులిచెర్ల ఉదయ్ కుమార్, ఏలూరి కిరణ్ కుమార్,కృష్ణ సాగర్ రెడ్డిల ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు జక్కు రవీందర్, మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి , వైస్ చైర్మన్ ఇందారపు రామయ్య,ఈవో సంకటాల శ్రీనివాస్,పాలకమండలి సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



# ఉల్లాసంగా వాకథాన్‌లో పాల్గొన్న మహిళామణులు



**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్‌:** కరీంనగర్ రన్నర్స్, స్లైక్లిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు ఐవివై పాఠశాల వ్యవస్థాపకులు పసుల మహేష్, గాయత్రి, విమల, డాక్టర్ ఉషాఖండల్, పద్మావతి, స్వప్న, కావ్య, హేమ, రవీందర్, శివ, శ్రీనివాస్, సంతోష్, తిరుపతిల ఆద్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని నగరంలో వాకథాన్ మూడవ ఎడిషన్‌ను నిర్వహించారు. మహిళలు ఉత్సాహ భరితంగా పెద్దసంఖ్యలో పాల్గొని నృత్యాలు చేస్తూ ఆడిపాడి సందడి చేశారు. మహిళల ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం, సమానత్వంపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని కెఆర్‌సిఏ నిర్వాహకులు తెలిపారు. మహిళలు ఏకరూప చీరలు, ఏకరూప దుస్తులు, చేనేత వస్త్రాలను ధరించి నడుస్తూ సమాజానికి స్ఫూర్తిదాయక సందేశాన్ని అందించారు. 1500 మంది పైగా మహిళలలు వాకథాన్‌లో పాల్గొన్నారు. అనంతరం కెఆర్‌సిఏ సభ్యులు పతకాలు అందించారు. కెఆర్‌సిఏ అధ్యక్షుడు పసుల మహేష్, ఇతర సభ్యులు డాక్టర్ ఉషాఖండల్, కిస్నా జ్యువెల్లర్స్ బృందం మాట్లాడుతూ మహిళలు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, అన్ని రంగాల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు.

## సెల్ఫ్-డ్రైవింగ్‌కి తీసుకువెళ్ళిన 8 కార్ల తాకట్టు

**ప్రజాపక్షం/వేములవాడ టౌన్:** వేములవాడ పట్టణనికి చెందిన చిట్ల అక్షయ్ 20 సం,, అనునతను సెల్ఫ్‌డ్రైవింగ్‌కి కార్లు తీసుకువెళ్లి జలసలకు అలవాటు పడి సెల్ఫ్‌డ్రైవింగ్ తీసుకువెళ్ళిన 8 కార్లను తాకట్టు పెట్టి, డబ్బులు తీసుకొని పరారీ అయ్యాడు. అందులో 3 కార్లు, కార్ యజమానులు ట్రాకర్ ద్యారా పట్టుకున్నారు. ఇప్పటికే ఇతనిపై వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో 2 కేసులు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు, ఇతని బాధితులు ఇంకా ఎవరైనా ఉంటే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సి ఐ వీరప్రసాద్ తెలిపారు.

## మహిళలకు స్వాతంత్ర్యం కల్పించిన మహనీయుడు అంబేద్కర్



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో సామాజిక సేవ కార్యకర్త గంగాధర మధుసూదన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతి ఆదివారం అంబేద్కర్ నామ స్మరణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ మండల సభ్యులు సాతల లక్ష్మ ణ్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళిలు అర్పించారు.ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నారి మనులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జేఏసీ మండల సభ్యులు సాతల లక్ష్మ ణ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహిళలకు సమాన హక్కులు ,స్వేచ్ఛ సాధికారత కల్పించిన గొప్ప సామాజిక సంస్కర్త .రాజ్యాంగంలో ఓటు హక్కు ,ఆస్తి హక్కు ,విద్యావకాశాలు కల్పిస్తూ రాజ్యాంగం ద్వారా పురుషులతో సమానంగా మహిళలకు ఓటు హక్కు సమాన పనికి సమాన వేతనం కల్పించారు . మహిళలు స్వతంత్రంగా ఉండాలని, మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అవకాశాలు కల్పించిన మహనీయుడు అంబేద్కర్. ఈ భారత దేశంలో మొదటి చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అయితే బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన భారత రాజ్యాంగం వల్ల మన దేశాన్ని పాలించే మొదటి మహిళ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ ఇందుకు నిదర్శనం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో చెన్నాడి రాజబాబు, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పోలకళ రాజ గణేష్, పొన్నగంటి రాజరత్నం,మేకల ప్రేమనందం , తుడుం నర్సయ్య, శ్రీకోటి నీలకంతం, సజ్జనపు రవి, సరసాన్ని అనిల్ రెడ్డి, తుడుం దుర్గయ్య, తడగొండ హరీష్, గ్రామస్తులు అంబేద్కర్ వాదులు,తదితరులు పాల్గొన్నారు.

## మగాడి విజయం వెనుక స్త్రీ శక్తి ఉండాల్సిందే



**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్‌:** ప్రతి మగాడి విజయం వెనుక ఒక స్త్రీ ఉన్నట్లే, ప్రతి మహిళ శక్తి వెనుక పురుషుడి హస్తం తప్పనిసరి అని ప్రముఖ కూచిపూడి, జానపద నృత్య కళాకారిణి, సినీ నటి కుమారి నాగదుర్గ అన్నారు. ఆదివారం స్థానిక రెనే మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో రజనీ సంతాన సాఫల్య కేంద్రం ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సృష్టికి మూలం అమ్మ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రతి ఏటా ఒక ప్రత్యేక ఉచిత ఫర్టిలిటీ సేవలు పొందడానికి అర్హులైన 10 మందిని లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేసుకుని లక్షల విలువైన ఆధునిక వైద్య సేవలను ఉచితంగా కల్పిస్తున్న రెనే ఆసుపత్రి చైర్మన్ డా.బంగారి స్వామి, డైరెక్టర్ డా.రజనీ ప్రియదర్శిని దంపతులను ప్రశంసించారు. కార్యక్రమంలో మాట, పాట కలగలిపి అమ్మ గొప్పతనాన్ని ఆవిష్కరించిన ఉచిత సంతాన సాఫల్య వైద్య సేవలు పొందే పది మందిని లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేశారు. డా.రజనీ ప్రియదర్శిని మాట్లాడుతూ తమ అత్తగారి పేరిట ప్రతి యేటా 20 లక్షల విలువైన సంతాన సాఫల్య ఉచిత సేవలు అందించడం చాలా సంతృప్తిని ఇచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమానికి పబ్లిక్ ప్రాసిక్యూటర్ గాయత్రి, మానకొండూర్ మహిళా సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీలత, శ్యామల, ఆసుపత్రి మెడికల్ సూపరింటెంట్ డా.రవీంద్రా రెడ్డి, జనరల్ ఫిజీషియన్ డా.నిఖిల్ లక్ష్మ న్, డా.లతీష్ రెడ్డి, నాన్ క్లినికల్ డైరెక్టర్ మేకల అరవింద్ రావు, జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్, సిబ్బంది తదితరులున్నారు.

## ఐఎంఎ ఆద్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్‌:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంధర్బంగా ఐఎంఎ, ఫెడరేషన్ ఆఫ్ ఆబ్స్టెట్రిక్ అండ్ గైనకాలజికల్ సొసైటీస్ ఆఫ్ ఇండియా కరీంనగర్ శాఖల ఆద్వర్యంలో స్థానిక ఐఎంఎ హాలులో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా ఐఎంఎ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.కిషన్ హాజరై ప్రస్తుత సమాజంలో మహిళలు ప్రతి రంగంలో ముందంజలో నిలుస్తూ కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. గౌరవ అతిధి ఐఎంఎ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కె.శ్యాం సుందర్ మాట్లాడుతూ చరిత్రలో మహిళా పాలకుల ప్రభావం ఎంతో గొప్పదని వివరించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఐఎంఎ కరీంనగర్ అధ్యక్షురాలు ఆకుల శైలజ మహిళా సాధికారత ప్రాముఖ్యతను , సమాజ అభివృద్దిలో మహిళల గొప్ప పాత్రను వివరించారు. ఒక ఇంట్లో మహిళ ఉంటే ఆ ఇల్లు దేవాలయంగా మారుతుందని ఆమె వ్యాఖ్యానించారు. కరీంనగర్ ఐఎంఎ మాజీ అధ్యక్షురాలు సిహెచ్ శ్రీలత, ఐఎంఎ కరీంనగర్ కార్యదర్శి డా.ఎన్.మహేష్ బాబు, ఐఎంఎ తెలంగాణ సంయుక్త కార్యదర్శి డా.రాంకిరణ్, జోనల వైస్ ప్రెసిడెంట్ ఫోగ్సి కరీంనగర్ కార్యదర్శి డా.స్రావంతిలు తమ సందేశాన్నిచ్చారు. సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రాప్స్‌తో నిర్వహించిన ర్యాంప్ వాక్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## ఎన్నికల వరకే రాజకీయాలు.. నగర అభివృద్ధే లక్ష్యం



**ప్రజాపక్షం/కరీంనగర్:** ఎన్నికల వరకే రాజకీయాలని నగర అభివృద్ధే మా పాలకవర్గ లక్ష్యమని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు. ప్రజా పాలన... ప్రగతి ప్రణాళిక కార్యక్రమ నేపథ్యంలో ఆదివారం రోజు కరీంనగర్ లోని 9, 10, 11 డివిజన్ లలో మేయర్ కొలగాని శ్రీనివాస్, కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ పర్యటించారు. 99 రోజుల కార్యాచరణలో భాగంగా 3 వ రోజు మొదటగా 10 వ డివిజన్ లో కార్పోరేటర్ కొమురయ్యతో కలిసి కట్టరాంపూర్ గిద్దెపెరుమాండ్ల గ్రౌండ్ వద్ద 5 లక్షల నిధులతో గ్రౌండ్ గేటు నిర్మాణం కు భూమీ పూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం డివిజన్ లో పారిశుధ్య పనులు ప్రారంభం చేసి.. కార్మీకులు యంత్రాల సహాయంతో పరిసరాలను పరిశుభ్రం చేయడంతో పాటు డ్రైనేజీ లలో సిల్ట్ తొలగించి, ఖాళీ స్థలాలను శుభ్ర చేశారు. అనంతరం 9 వ డివిజన్ ల కట్టరాంపూర్ శివారు కాలనీలో కార్పోరేటర్ □ర్పోరేటర్ భూమయ్యతో కలిసి మేయర్ కొలగాని శ్రీనివాస్, కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, సుడా చైర్మన్ నరేంధర్ రెడ్డి 2.50 లక్షలతో డ్రైనేజీ కల్వర్టు నిర్మాణం కు భూమి పూజ చేశారు. ఉజ్వల పార్కు సమీపంలో ఎంపి ల్యాడ్ 5 లక్షల నిధులతో గంగపుత్ర సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణం కు భూమీ పూజ చేశారు. అనంతరం 11 వ డివిజన్ లో స్థానిక కార్పోరేటర్ ఆకుల నర్మద నర్సయ్యతో కలిసి న్యూ శ్రీనగర్ కాలనీ లో రెండు చోట్ల 5 లక్షల నిధులతో సీసీ రోడ్డు, మరో 5 లక్షలతో డ్రైనేజీ నిర్మాణం పనులకు మేయర్ కొలగాని శ్రీనివాస్ భూమీ పూజ చేసి పనులు ప్రారంభించారు. ప్రజా పాలనా, పట్టణ ప్రణాళిక కార్యక్రమంలో సంబంధిత డివిజన్ లలో కార్మీకులు, యంత్రాల సహాయంతో పారిశుధ్య పనులు చేపట్టి పరిసరాలను, ఖాళీ స్థలాలు, డ్రైనేజీ లను శుభ్ర పరిచారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి ప్రజలు సహాకరించాలని పిలుపు నిచ్చారు. ప్రజలకు అవసరమైన చోట అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు డివిజన్లను పారిశుద్ధ్య పనులతో మెరుగు పరచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పోరేటర్లు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలి

**ప్రజాపక్షం/చొప్పదండి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంధర్బంగా చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామంలోని అక్షయ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా హాజరై డాక్టర్ లత విశ్వజన్ మాట్లాడుతూ మహిళలందరూ ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని , అదే విధంగా మహిళలందరూ ఉన్నత విద్యను అభ్యసించి అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు. రానున్న రోజుల్లో మహిళలు అందరూ రాజకీయంగా ఎదగాలని ఉన్నత పదవులను అధిరోహించాలని కోరారు. అనంతరం కేక్ కట్ చేసి పాఠశాల సిబ్బందికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అక్షయ పాఠశాల కరెస్పాండెంట్ తమ్మిడి కనుకరాజు, ప్రిన్సిపల్ శ్రీమతి, డాక్టర్ అక్షయ్ సిద్దెంకి, పాఠశాల సిబ్బంది తదితరులున్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

**ప్రజాపక్షం/చొప్పదండి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం జాతీయ బిసి మహిళా సంక్షేమ సంఘం, కరీంనగర్ జిల్లా అధ్యక్షురాలు గుంటి స్వరూప శ్యామ్ అధ్యక్షతన జాతీయ బిసి మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బూర్ల చిత్రలేఖ మండల కేంద్రంలోని జడ్‌పిహెచ్‌శ్రీఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. ఈ సంధర్బంగా స్వరూప మాట్లాడుతూ విద్యార్థులు మంచి చదువులు చదివి ఉన్నత స్థాయిని అధిరోహించాలని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రుక్మాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విజ్ఞాన విహారయాత్ర

**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి మండలంలోని రుక్మాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో విజ్ఞాన విహారయాత్రలో బాగంగా ఆదివారం బాసరకు వెళ్లినట్లు ప్రధానోపాధ్యాయులు తుమ్మనపల్లి విద్యాసాగర్‌రావు తెలిపారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ పరిశీలించి విద్యార్థులకు వివరించారు. జలవిద్యుత్ శక్తి కేంద్రాన్ని సందర్శించారు. అలీ సాగర్ లేక్, పార్కును సందర్శించి విద్యార్థులచే బోటింగ్ చేయించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇద్దరు మహిళా ఉపాధ్యాయురాళ్లు గట్టు శ్రీవాణి, సుంకె ఉమాదేవి, ఒక ప్రైవేట్ ఉపాధ్యాయిని సాహితికి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తుమ్మనపల్లి విద్యాసాగర్‌రావు, పసునూరి శ్రీధర్, సముద్రాల అంజయ్య, సిఆర్‌పిఎస్ సురేందర్, జూనియర్ అసిస్టెంట్ ఉదయ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

**ప్రజాపక్షం/వీర్నపల్లి:** మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యలయంలో సర్పంచ్ జ్యోత్స్న ఆధ్వర్యంలో ప్రపంచ మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడతూ మహిళలు అన్ని రంగాలలో పురుషులకు ధీటుగా రాణించాలని, చట్ట సభల్లో పురుషులకు సమానంగా ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, అత్యాచారాలు అడ్డుకునే విధంగా మహిళా రక్షణ చట్టాలు పకడ్బందిగా అమలు చేయాలన్నారు. అనంతరం గ్రామంలో పనిచేసే మమళా పారిశుధ్య కార్మికులకు, వైద్య సిబ్బందికి, టీచర్లకు, మహిళా సంఘాల వివోఏ లకు, అధ్యక్షురాల్లకు శాలువాలతో సన్మానించి, కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం, ఉప సర్పంచ్ జక్కుల నరేష్, వార్డు సభ్యులు నవనితా, లావణ్య, దేవలక్ష్మి, రోజా,భగవంతం, సురేష్, కార్యదర్శి తిరుపతి పాల్గొన్నారు.

### కంచర్ల గ్రామంలో...

మండల కేంద్రంలోని కంచర్ల గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పారిశుధ్య కార్మికురాలు కట్కూరి నర్సవ్వ, ఆశావర్కర్ చొక్కి రజిత, వార్డు సభ్యురాలు గోగుల లక్ష్మిలను సర్పంచ్ సామల్ల దేవరాజ్ ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ సృష్టికి మూలం అయిని మహిళ ప్రతి కుటుంబం విజయం వెనుక దాగి ఉన్న గొప్ప శక్తి అని, అలాంటి మహిళలను గౌరవించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ అబ్బనవేని లావణ్య లింబాద్రి, వార్డు సభ్యులు బండి మహేందర్, మందాల నరసయ్య,బోదాసు నరసయ్య, బాలు, కార్ణకర్, గంగ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలలో మహిళలను అణగదొక్కే ఆలోచనలు ఎక్కువగా ఉన్నాయి

**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** భారతీయ జనతా పార్టీ జగిత్యాల నియోజకవర్గ కార్యాలయం కమల నిలయంలో ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా.భోగ శ్రావణి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డా.భోగ శ్రావణి మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారుమహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని అమే ఆకాంక్షించారు. కానీ రాజకీయాలలో మహిళలను అణగదొక్కే ఆలోచనలు జగిత్యాల నియోజకవర్గంలో జరుగుతున్నాయి అని ఆమె అన్నారు. స్థానిక ఎంఎల్ఎ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అభివృద్ధికి సహకరించడం లేదు భోగ శ్రావణి అన్నారు. జగిత్యాల నియోజకవర్గ పరిధిలోని రోల్లవాగు ప్రాజెక్ట్ గురించి ఎంపీ అరవింద్ కేంద్ర మంత్రులను లిఖితపూర్వకంగా అడగగా కేంద్ర మంత్రులు సంబంధిత లేఖలో పరివేశ్ 2.0 పోర్టల్ లో రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి ప్రపోసల్ పెట్టలేదు అని స్వయానా కేంద్రమంత్రి లిఖితపూర్వకంగా తెలిపారు. నగర్ వన్ యోజనా కింద ఎంపీ జగిత్యాల నియోజకవర్గంకి 2 కోట్లు శాంక్షన్ చూపించగా మొదటి విడత 1.4 కోట్లు విడుదల అయ్యేయని దానికి సంబంధిత ఖర్చు వివరాలు కేంద్రప్రభుత్వంకు రాష్ట్ర ప్రభుత్వం సమర్పించలేకపోవడం వల్ల మిగిలిన 60 లక్షలు విడుదల చేయలేదు అని కేంద్ర మంత్రి భూపేందర్ జి తెలిపారన్నారు. కేంద్రం నుంచి ఎన్.హెచ్ 61, 63 కింద బ్రిడ్జిలు, అండర్పాస్లులు ఎంపీ అరవింద్ నిధులు కేంద్రం నుండి మంజూరు చేయించారు. ఎంఎల్ఏ గారికి ఈ విషయం కూడా తెలీధా అని ప్రశ్నించారు. కేంద్రం నుండి 60 కోట్ల నిధులు ఎంపీ జగిత్యాలకు మంజూరు చేయించారు. ఈ కార్యక్రమంలో వేముల శ్రీనివాస్, నాగరాజు, 45వ వార్డ్ కౌన్సిలర్ గట్టిపెల్లి మానస జ్ఞానేశ్వర్, పట్టణ ప్రధాన కార్యదర్శులు ఆముదరాజు, సిరికొండ రాజన్న, పాల్గొన్నారు.

## వైభవోపేతంగా లక్ష్మివెంకటేశ్వర కల్యాణోత్సవం



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీలక్ష్మి వెంకటేశ్వర కళ్యాణాన్ని ఆదివారం వైభవోపేతంగా జరిపించారు.ఈ సందర్భంగా స్వామివారి ఉత్సవమూర్తులను గ్రామంలో ఊరేగింపు చేపట్టి స్థానిక హనుమాన్ ఆలయం నుండి ఎదురుకోలు కార్యక్రమం చేపట్టి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కళ్యాణ మండపంలో వేద పండితులు వెంకట మాధవాచార్యుల కరమూలచే ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని కన్నుల పండువగ జరిపించారు.స్వామివారి కల్యాణాన్ని తిలకించిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. సాయంత్రం వేళ నాగవెల్లి కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలు ముగిసాయి. పాల్గొన్న వారిలో గ్రామ సర్పంచ్ లక్ష్మ ణ్, ఆలయ కమిటీ చైర్మన్ రాజన్న సభ్యులు సుంకేట జీవన్ రెడ్డి, ముద్దం శ్రీధర్, క్యాతం శ్రీనివాస్ రెడ్డి,హనుమాన్ దీక్ష స్వాములు, ప్రజా ప్రతినిధులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పెద్దాపూర్ మల్లన్న స్వామి జాతరలో కోరుట్ల

**ప్రజాపక్షం/మెట్పల్లి :** మెట్పల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో నిర్వహించిన మల్లన్న స్వామి జాతర మహోత్సవంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాల్గొన్నారు.జాతర సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థాన అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనపై ఆలయ కమిటీ సభ్యులతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కథలాపూర్ మండలంలో భూకంపం వదంతులు

**ప్రజాపక్షం/కథలాపూర్ :** కథలాపూర్ మండలంలోని గ్రామాల్లో ఆదివారం మధ్యాహ్నం భూకంపం వచ్చిందంటూ వదంతులు రావడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఒక్కసారిగా పెద్ద శబ్దం వచ్చి ఇండ్లు కదిలినట్టు ప్రజలు పేర్కొన్నారు. కాగా మండలంలోని చింతకుంట, ఇప్పపెల్లి గ్రామాల శివారులోని గుట్టల వద్ద రాళ్లను తొలగించేందుకు బ్లాస్టింగ్ చేయడంతోనే పెద్ద శబ్దం వచ్చినట్లు ప్రజలు భావిస్తున్నారు. మండలంలో భూకంపం వచ్చిందని విషయం వదంతులేనని ప్రజలు పేర్కొంటున్నారు.

## మహిళలకు ధరలు పెంచి బిజెపి ఇచ్చే గొప్ప కానుకా ఇస్తుంది




**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం మహిళలకు వంట గ్యాస్ ధరలు పెంచి ఇబ్బందులను గురి చేయడమే మహిళలకు ఇచ్చే గొప్ప కానుకనా...? అని రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జగిత్యాల జిల్లా సీఐటీయూ ఐద్వా సంఘాల ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రజా సంఘాల ఆఫీస్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు చేయడంతో పాటు సీనియర్ గ్రామ సేవక మహిళలను ఘనంగా సన్మానించడం జరిగిందని వారు తెలిపారు.ఈ సందర్భంగా లెల్లెల బాలకృష్ణ మాట్లాడుతూ....అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గ్యాస్ ధరలను పెంచి కేంద్ర ప్రభుత్వం మహిళలకు పెద్ద కానుకే ఇచ్చిందని ఏద్దేవా చేశారు. అవనిలోన సగం ఉన్న మహిళలు అవకాశాల్లో సగం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మహిళల గురించి గొప్పలు మాట్లాడే బీజేపీ మనువాద సిద్ధాంతంతో వారిని మాత్రం వంటగదికి పరిమితం చేయడంలో బిజెపి ముందంజలో ఉందన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు నిరంతరాయంగా పెంచుతున్నదని వారు విమర్శించారు. ప్రతి యువతి తప్పనిసరిగా మహిళా హక్కులు తెలుసుకుంటూనే సాటి మహిలకు చైతన్యం నింపాల్సిన బాధ్యత మహిళలందరి పై ఉందన్నారు. ఈ కార్యక్రమం వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు మల్యాల సురేష్, ఆశా వర్కర్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దివ్య,సీనియర్ గ్రామపంచాయతీ వర్కర్ మల్లవ్వ, పట్టణ మహిళా సంఘం నాయకులు పూజ చంద్రకళ,తదితరులు పాలొన్నారు.

## పేద మధ్య తరగతి ప్రజల కల కాంగ్రెస్ తోనే సాధ్యం



**ప్రజాపక్షం/కోరుట్ల :** కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం ఆదివారం చేపట్టగా ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా నెరవేరని పేద మధ్య తరగతి ప్రజల కల సహకారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇల్లు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడం జరిగిందని ప్రొసిడింగ్ పత్రాలను తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని సూచించారు.ఇంటి నిర్మాణం ఏ విధంగా జరుగుతే ఆ విధంగా ఆ ఇంటి యజమాని ఖాతాలో డబ్బులు జమవుతాయని కావున ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజిరెడ్డి, కొంతం రాజం,కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ యజమానులు,తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రంగాలలో మహిళలు తమ ప్రతిభ చాటాలి



**ప్రజాపక్షం/కోరుట్ల :** స్త్రీ అంటే కేవలం ఒక పదం కాదు, ఒక శక్తి. స్త్రీ లేకపోతే గమనం లేదు, అసలు సృష్టే లేదు. కంటిపాపలా కాపాడే స్త్రీమూర్తిని గౌరవించడం మన కనీస బాధ్యత. నేడు సైన్స్, కళలు, రాజకీయాలు, వ్యాపారం. ఇలా అన్ని రంగాలలో మహిళలు తమ ప్రతిభను చాటుతూ, మగవారితో సమానంగా దూసుకుపోతున్నారని కోరుట్ల మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంత గంగాధర్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం రోజున సి ప్రభాకర్ భవన ఆవరణలో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా మహిళా కౌన్సిలర్లను ప్రముఖులను సన్మానం చేసి పుష్పగుచ్చం ఇచ్చి గౌరవించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షులు సౌగ్రాభి మాట్లాడుతూ సంఘటిత రంగంలో ప్రధానంగా తెలంగాణలో 90 శాతం మంది మహిళ బీడీ కార్మికులు ఉన్నారని అలాగే అంగన్వాడి కేంద్రాలలో టీచర్లు హెల్పర్ గా పని చేస్తున్నారని మరియు ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం వర్కర్లుగా మహిళలు ఉన్నారని అలాగే మహిళా సంఘాలలో ఆర్పిలుగా సేవలందిస్తున్నారని మున్సిపాలిటీలలో గ్రామపంచాయతీలలో సపాయి కార్మికులుగా శ్రమిస్తున్నారని వీరికి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని మహిళలను గౌరవించాలని మహిళా హక్కులను గుర్తించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని గుర్తు చేశారు.ఇంకా ఈ రోజులలో మహిళలను ఆట వస్తువుగా ఇంటికే పరిమితం చేయడం సరికాదన్నారు. గృహహింస చట్టం లాంటివి సక్రమంగా అమలు చేసి మహిళలకు స్వేచ్ఛ కలిగేలా ప్రభుత్వాలు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపాలిటీ చైర్పర్సన్ తిరుమల వసంత గంగాధర్, సోగ్రాభి ఉపాధ్యాయురాలు కవిత ప్రముఖులను ఘనంగా సన్మానించారు. మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు మచ్చ కవిత చిన్న కమల సుతారి స్వప్న గంగామణి సిపిఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు సిపిఐ పట్టణ కార్యదర్శి ఎండి ముక్రం తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఒగా జగదీష్ నియామకం

**ప్రజాపక్షం/మల్లాపూర్:** జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మల్లాపూర్ మండల పరిషత్ ఎంపీడీవో గా తండా జగదీష్ ఆదివారం నియామకమయ్యారు. ఇక్కడ పనిచేసిన ఎంపీడీవో శ్రీకాంత్ శిక్షణ కార్యక్రమాలకు వెళ్లగా ఆయన స్థానంలో మల్లాపూర్ ఎంపీఓగా పనిచేస్తున్న జగదీష్ ఫుల్ అడిషనల్ చార్జ్ ఎంపీడీవో గా నియమించారు. కాగా ఆదివారం ఆయన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.

## మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రికి సువర్ణ ఘంటా కంకణ గోల్డ్ మెడల్ అవార్డు

**ప్రజాపక్షం /మెట్పల్లి :** సి.వి. రామన్ అకాడమీ (సేవా సాంస్కృతిక సంస్థ) మరియు రుద్రాక్ష వైభవం ఆధ్యాత్మిక పీఠం ఆధ్వర్యంలో నిర్వహించిన 38వ ఉగాది మహోత్సవ సువర్ణ ఘంటా కంకణ గోల్డ్ మెడల్స్ అవార్డుల కార్యక్రమం హైదరాబాద్లోని హరిహర కళాభవన్లో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా సమాజ సేవలో విశిష్ట కృషి చేసిన ప్రముఖులను గుర్తించి సత్కరించారు.ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు, మెట్పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి గారు సమాజాభివృద్ధికి చేసిన సేవలను గుర్తించి ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపికయ్యారు.కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ గారి చేతుల మీదుగా మైలారపు లింబాద్రి గారికి సువర్ణ ఘంటా కంకణ గోల్డ్ మెడల్ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు, ఆహ్వానితులు మరియు సమాజ సభ్యులు లింబాద్రి గారిని అభినందించారు.సమాజ సేవలో ఆయన చేసిన కృషికి గుర్తింపుగా లభించిన ఈ అవార్డు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో కూడా సమాజాభివృద్ధి కోసం మరింత కృషి చేయాలని పలువురు ఆకాంక్షించారు.

## విషాదంలో ఉన్న కుటుంబాలకు మంత్రి ఓదార్పు

**ప్రజాపక్షం/పెగడపల్లి :** మండలంలోని మద్దులపల్లి గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సురకంటి సత్తిరెడ్డి తండ్రి, తల్లి ఏడుమోటలపల్లి గ్రామానికి చెందిన మాజీ మండల అధ్యక్షుడు ఆకుల విష్ణు తండ్రి ఇటీవల అనారోగ్యంతో ప్రాణాలు కోల్పోగా మృతుల కుటుంబాలను మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ ఆదివారం వారి ఇంటికి వెళ్లి మృతి పట్ల మంత్రి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులఅర్పించారు. బాధిత కుటుంబ సభ్యులతో మంత్రి మాట్లాడి, వారిని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, సర్పంచ్ వెల్మ బలరాం రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పురుషోత్తం అనిల్, కాంగ్రెస్ నాయకులు ఓరుగుల శ్రీనివాస్,సంది మల్లారెడ్డి,గుర్రం జీవన్ రెడ్డి, పెంటల తిరుపతి, మ్యాక సుధాకర్ రెడ్డి, రవి నాయక్, జీవన్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,తదితరులు పాల్గొన్నారు.

## 'కలాం' ఆదర్శంగా యువత సామాజిక సేవలు

**ప్రజాపక్షం/అంతర్గాం :** భారతరత్న, మాజీ రాష్ట్రపతి, ప్రముఖ శాస్త్రవేత్త దివంగత డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకొని పల్లె యువకులు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని మెడిలైఫ్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్స్ డైరెక్టర్ కుమారస్వామి అన్నారు. ఆదివారం రామగుండం ఎమ్మెల్యే మక్కన్సింగ్ రాజ్ఠాకూర్, మక్కన్సింగ్ సేవా సమితి అధ్యక్షురాలు మనాలి ఠాకూర్ల సహకారంతో అబ్దుల్ కలాం ఛారిటబుల్ ట్రస్టు, అంతర్గాం మండల సర్పంచుల ఆధ్వర్యంలో అంతర్గాం జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చింది. మంచిర్యాల మెడిలైఫ్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్స్కు చెందిన 15 మంది వైద్యులు రోగులకు అన్నిరకాల వైద్య పరీక్షలు జరిపి ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వైద్య సేవలకు వచ్చిన ప్రజలకు ట్రస్టు కమిటి సభ్యులు ఉచిత భోజనం అందజేశారు. పెద్ద ఎత్తున వైద్య శిబిరాన్ని నిర్వహించి పల్లె ప్రజలకు వైద్య సేవలు అందించడం పట్ల పలువురు ఎమ్మెల్యే మక్కన్సింగ్, మండల సర్పంచులు, ట్రస్టు సభ్యులు, మెడిలైఫ్ ఆస్పత్రుల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు ఆస్పత్రుల వైద్యులకు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

# మహిళా ప్రజాప్రతినిధులను గౌరవించాలి



**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ఎగ్లాస్‌పూర్ గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ సర్పంచి కామ్రేడ్ జూపాక మమత శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మమత మాట్లాడుతూ అసమానతలు లేని సమాజం కోసం పోరాడుదామని పిలుపునిచ్చారు. మహిళల ఉపాధిని దెబ్బతీసే వి.బి.జి.రామ్‌జీ పథకాన్ని వ్యతిరేకించాలని కోరారు. పివోడబ్ల్యు రాష్ట్ర నాయకురాలు కోడిపుంజుల లక్ష్మి మాట్లాడుతూ, మహిళా రిజర్వేషన్ స్థానాల్లో గెలుపొందిన మహిళా ప్రజా ప్రతినిధులను కేవలం సంతకాలకే పరిమితం చేయడం సరైంది కాదన్నారు. అధికారిక కార్యక్రమాల్లో మహిళా ప్రజాప్రతినిధులు పాల్గొనేలా వారి కుటుంబసభ్యులు ప్రోత్సహించాలన్నారు. అధిపత్య ధోరణిని విడనాడి మహిళా రిజర్వేషన్లను గౌరవించాల్సిన బాధ్యత పాలకులపై ఉందని, వారు అన్నిరంగాల్లో ఎదిగేలా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణరెడ్డి, నాయకులు గుమ్మడి వెంకన్న, మార్త రాధ, స్వరూప, మాధవి, పెండ్యాల ఓదెలు, పెండ్యాల లక్ష్మి లు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తలకు అండగా నిలుస్తాం

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** రామగుండం నియోజకవర్గం అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన మడే హరీష్ గౌడ్ అనే బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త అకాల మరణం చెందారు. ఆదివారం వారి కుటుంబాన్ని పరామర్శించి వారికీ ఆర్థిక సహాయం (10,000) పదివేల రూపాయలు రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి అందజేశారు. అలాగే అదే గ్రామానికి చెందిన రేణిగుంట్ల రాజు అనే క్యాన్సర్ వ్యాధి బాధితుడికి వైద్య ఖర్చుల నిమిత్తం (6000) ఆరు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ కార్యకర్తలకు అండగా నిలుస్తామని నియోజకవర్గంలోని ప్రతి పేదవారు ఎవరైనా ఆపద ఉంటే అక్కున చేర్చుకుంటామని 24/7 ప్రజలకు అందుబాటులో ఉంటామన్నారు. రైతు పక్షపాతి కెసిఆర్ అధికారంలోకి రావడమే ఎజెండాగా పనిచేస్తామని, కెసిఆర్ ప్రభుత్వం వస్తేనే ప్రజలు సుభిక్షంగా ఉంటారని పేదవారికి ఎల్లవేళలా అండగా నిలుస్తానని హరీష్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో BRS నాయకులు శంకర్ నాయక్, మడ్డి చిరంజీవి, మడ్డి లక్ష్మణ్, ప్రశాంత్, సునీల్,అజయ్, రాజు, సిద్ధూ,ప్రకాష్, అరుణ్,రామ్,సన్నీ,లడ్డు మరియు కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

## శ్రామిక మహిళల ఉపాధిపై దాడిని వ్యతిరేకించాలి

**ప్రజాపక్షం/అంతర్గాం :** శ్రామిక మహిళల ఉపాధిని దెబ్బతీసేందుకు విబీజీ రాంజీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని వెంటనే ఈ పథకాన్ని రద్దు చేసి పాత పథకం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామిని కొనసాగించాలని ప్రగతిశీల మహిళా సంఘం(పివోడబ్ల్యు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కోడిపుంజుల జ్యోతి డిమాండ్ చేశారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం పెద్దంపేటలో అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినోత్సవాన్ని పురస్కరించుకొని పి.వొ.డబ్ల్యు. ఆధ్వర్యంలో మహిళలు ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో జిల్లా నాయకురాలు మాడుగుల రజిత అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో జ్యోతి మాట్లాడారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశంలో మహిళా కార్మిక, కర్షకుల సమస్యలు మరింత పెరిగాయన్నారు. సమాన వేతనం ఇవ్వాల్సి వస్తుందని మహిళా ఉద్యోగాలను కాంట్రాక్టర్లకు అప్పగించి అన్యాయం చేశారన్నారు. మహిళలకు పని హక్కును కల్పించి ఉపాధి భద్రతను కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు ఇ.మంగ, కుందారపు శారద, బి.లక్ష్మి, ఉప్పుల అనసూర్య, మెరుగు పద్మ, కోడిపుంజుల సత్తక్క, మాడుగుల రజిత, పైడిపల్లి అమృతమ్మ, నాడెం రాజక్క, బైరెడ్డి కమల, బొంతు సరస్వతి, ఇసంపల్లి లావణ్య, సౌజన్య, రమేష్, కొల్లూరి మల్లేష్, అరుముళ్ల తిరుపతి, బండి అశోక్, దూలం సతీష్, మాలం తిరుపతి, అరుముళ్ల సృజన్, బొంతు ఆనంద్, ఇసంపల్లి రాజు పాల్గొన్నారు.

## ఘనంగా 'ఫ్రెషర్స్ డే' వేడుకలు




**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** జగిత్యాలలోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ అనుబంధ వ్యవసాయ కళాశాలలో శనివారం నూతన విద్యార్థుల స్వాగత వేడుకలు (ఫ్రెషర్స్ డే 2026) అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డా. వి. రత్నాకర్ ఓఐఎస్ఎ, వి.మహేశ్వర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, డా. బి.నీరజ ప్రభాకర్ అసోసియేట్ డీన్, డా. ఎస్. హరీష్ కుమార్ శర్మ ఎ.డి.ఆర్,ఆర్.ఎ.ఆర్.ఎస్ విచ్చేసిన వారు మాట్లాడుతూ నూతనంగా చేరిన విద్యార్థులకు కళాశాల నిబంధనలు క్రమ శిక్షణపై అవగాహన కల్పించారు. విద్యార్థులు విద్యాభ్యాసంతో పాటు వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలని కోరారు. విద్యార్థులు వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన మార్పులను అందిపుచ్చుకొని ఉత్తమ శాస్త్రవేత్తలుగా ఎదగాలని వారు ఆకాంక్షించారు. విద్యార్థులు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ చాలా బాగా అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, ద్వితీయ, నూతన విద్యార్థులకు సాదర స్వాగతం పలికారు.

## ఓ మహిళా నీకు వందనం...



**ప్రజాపక్షం/వేములవాడ:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు ఆదివారం రోజున స్థానిక మహిళ ఎస్.ఐ మాలోత్ లత, కానిస్టేబుల్ రేణుక, ఇంజనీర్ బుడెంగారి పవనకుమారి, అడ్వకేట్ నాయిామా నాసారి, డాక్టర్ పద్మాలత, సోషల్ వర్కర్ ఉపాధ్యాయుల కరుణ,రాజన్న ఆలయ ఉద్యోగిని మమత, పారిశుద్ధ్య సిబ్బంది లక్ష్మి లను ట్రస్టు సభ్యులు శాలువాతో సత్కరించి మెమెంటో అందజేశారు.ఈ సందర్భంగా ఎస్.ఐ మాలోత్ లత మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మా పోలీసు డిపార్ట్మెంట్ మహిళలను, ఇతర విభాగాల్లో సేవలు అందిస్తున్న మహిళలను సన్మానించడం మాకు ఆనందంగా ఉందని, అలాగే మహిళలు వంటింటికే పరిమితం కాకుండా ఈరోజుల్లో ఎంతో కష్టపడి చదివి పలు రంగాల్లో ఉన్నత పదవులలో ఉన్నారని, స్త్రీ ఒంటరిగా నిర్భయంగా ఎక్కడికైనా వెళ్లి ఉద్యోగాలు చేసే స్థాయికి ఎదిగారని, స్త్రీ ఎక్కడ గౌరవించ బడుతుందో అక్కడే దేవతలు కొలువై వుంటారని అన్నారు. ఈ పోటీ ప్రపంచంలో పురుషులతో పోటీపడి చదువుతూ, ఉద్యోగాలు చేస్తూ, తన పిల్లలకు తానే గురువై విద్యా బుద్ధులు నేర్పుతున్న మహిళలను ఈ సందర్భంగా గుర్తుచేస్తూ మహిళలందరికీ మహిళాదినోత్సవ శుభాకాంక్షలు అన్నారు.ఈ కార్యక్రమంలో సన్మాన గ్రహీతలతో పాటు ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, గొంగళ్ళ రవికుమార్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పసుల శ్రీధర్, గొండ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ విగ్రహానికి చెప్పు తొడిగిన నిందితులకు చర్యలు



**ప్రజా పక్షం /ఇబ్రహీంపట్నం :** భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి చెప్పులు తొడిగిన నిందితులకు కఠిన చర్యలు తప్పవని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు హెచ్చరించారు. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్ ఇటీవల అనారోగ్యంతో బాధ పడుతుండగా ఆదివారం ఆయనను నర్సింగారావు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో శనివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు స్వర్గీయ భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి చెప్పులు తొడగడం క్షమించరాని చర్య అని, నిందితులు ఎంతటివారైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గతంలో తెలంగాణా ఉద్యమ సమయంలో రాజీవ్ గాంధి విగ్రహాన్ని ఉద్యమకారులు ధ్వంసం చేసారని, స్థానిక కాంగ్రెస్ నాయకుల సహకారంతో ఇటీవల బాగుచేయించామని, ఈ క్రమంలో ఈలాంటి చర్యలు చేపట్టడం అనైతిక చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి పాల్పడిన వారిని ఉపేక్షించమని నర్సింగారావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్,అంజిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ విగ్రహానికి చెప్పు వేసిన ఘటనపై ఆగ్రహం

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహంపై గుర్తుతెలియని వ్యక్తులు శనివారం రాత్రి చెప్పు వేసిన ఘటనపై ఆదివారం మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో ధ్వంసమైన ఈ విగ్రహాన్ని కాంగ్రెస్ నాయకత్వంలో మరమ్మతులు చేసి కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు విగ్రహాన్ని బాగు చేయించి పునఃప్రారంభానికి సిద్ధం చేయగా ఇంతలోనే ఇలాంటి ఘటన జరగడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు. ఘటన అనంతరం విగ్రహంపై వేసిన చెప్పును తొలగించారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళా దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/ముత్తారం:** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో ప్రభుత్వ వైద్యుడు అమరేందర్ రావు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళా అధికారులను, సిబ్బందిని అందరికీ కూడా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ.. శాలువాలతో సన్మానించి స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యుడు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ఉండడం చాలా సంతోషకరమని అన్నారు. సృష్టికి మూలం మహిళలను పురుషులు గౌరవించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి తోపాటు హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఫార్మసిస్టు రవీందర్, ల్యాబ్ టెక్నీషియన్ సయ్యద్ రహమాన్, మహిళాధికారులు లలిత రెడ్డి,రమాదేవి,మహిళా సిబ్బంది.స్టాఫ్ నర్స్ నరసమ్మ మహిళా ఆరోగ్య కార్యకర్త స్రవంతి, స్వప్న,సంధ్య తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ స్థలాల రక్షణకు గొర్రెల కాపరుల సన్నద్ధం

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం కుందన్‌పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గొర్రెలు,మేకల మార్కెట్ యార్డ్‌లో ఈ నెల 10న ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న రౌండ్ టేండ్ సమావేశాన్ని విజయవంతం చేయాలని గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం నాయకులు పిలుపునిచ్చారు.మన మార్కెట్ స్థలాలుమనమే కాపాడుకుందాం అనే నినాదంతో జరగనున్న ఈ కార్యక్రమ వివరాలను సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్,జిల్లా అధ్యక్షులు సలేంద్ర రాములు యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల నర్సయ్య యాదవ్ ఒక ప్రకటనలో వెల్లడించారు.మార్కెట్ స్థలాల పరిరక్షణే ప్రధాన ధ్యేయంగా సాగే ఈ చర్చా వేదికకు జిల్లాలోని అన్ని మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులు,సంఘం ప్రతినిధులు మరియు గొర్రెల కాపరులు భారీ సంఖ్యలో తరలివచ్చి,తమ అమూల్యమైన సూచనలు మరియు అభిప్రాయాలను పంచుకోవాలని వారు ఈ సందర్భంగా కోరారు.

## ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** తెలంగాణ విద్యుత్ రంగంలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 10న హైదరాబాద్‌లోని ఎస్పీడీసీఎల్ మింట్ కాంపౌండ్ వద్ద నిర్వహించ తలపెట్టిన మహాధర్నాలో ఆర్టిజన్ కార్మికులు,స్పాట్ బిల్లర్లు,మరియు హనుమాన్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పెద్దపల్లి జేఏసీ చైర్మన్ మల్ల కిషన్ రెడ్డి ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 23,000 మంది ఆర్టిజన్ కార్మికులుగా సేవలందిస్తున్నప్పటికీ,ఒకే సంస్థలో రెండు రకాల సర్వీస్ నిబంధనలు ఉండటం ఏమాత్రం సరికాదని అభిప్రాయపడ్డారు.ప్రభుత్వం వెంటనే స్పందించి ఏపీఎస్ రూల్స్ మరియు కన్వర్షన్ ఉత్తర్వులు జారీ చేయాలని,అలాగే మిగిలిన పీస్‌రేట్ మరియు హనుమాన్ కార్మికులకు తగిన న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.కార్మికుల న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించని పక్షంలో ఆర్టిజన్ కార్మికులందరూ రాష్ట్రవ్యాప్తంగా సమ్మెకు సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

## మహిళా సాధికారతతోనే అభివృద్ధి

### మండల సమాఖ్య అధ్యక్షురాలు

**ప్రజాపక్షం / తిర్యాణి :** మహిళలు అన్ని రంగాల్లో రాణించి ఆర్థికంగా ఎదగాలని తిర్యాణి మండల సమాఖ్య అధ్యక్షురాలు మార్నేణి సుజాత అన్నారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని జంగుబాయి మండల సమాఖ్య కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని, ఉచిత బస్సు ప్రయాణం, మహిళా సంఘాలకు భవనాల మంజూరు వంటివి ఇందులో భాగమేనని పేర్కొన్నారు. తిర్యాణి మండలం బ్యాంకు రుణాల చెల్లింపులో జిల్లాలోనే మొదటి స్థానంలో నిలవడం గర్వకారణమని, స్త్రీనిధి వసూళ్లలోనూ రెండో స్థానంలో ఉన్నామని వెల్లడించారు. ఎస్ఎఫ్‌బిఎస్ పథకం కింద 5గురు మహిళలకు 20 వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించినట్లు చెప్పారు. అనంతరం ఓరుగల్లు మహా సమాఖ్య ప్రతినిధులు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలపై మహిళలకు అవగాహన కల్పించారు. వేడుకల్లో భాగంగా నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం శ్రీనివాస్, సిసిలు బి. రాజేశ్వర్, సంతోష్ కుమార్, బి. శ్యామ్ లాల్, జి. ఇందిరా, భీంరావు, ఎం. శకుంతల, అకౌంటెంట్ వి. రాజ్‌కుమార్, సిఆర్పిలు కవిత, ఎండి నజీమ పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### జిల్లా కలెక్టర్ కె. హరిత

**ప్రజాపక్షం / రెబ్బెన :** ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. ఆదివారం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలోని గోలేటి ఆఫీసర్ల క్లబ్ లో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ కు సేవా సమితి సభ్యులు కోలాటంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం క్లబ్ ప్రాంగణంలో ఆమె మొక్కలు నాటి, జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. మహిళా దినోత్సవం సందర్భంగా కలెక్టర్ కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సింగరేణి సేవా సమితి ద్వారా వృత్తి విద్య కోర్సులు పూర్తి చేసిన మహిళలకు ధ్రువపత్రాలను అందజేశారు. వేడుకల్లో భాగంగా మహిళలు, చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు అందరినీ అలరించాయి. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ ఎం విజయభాస్కర్ రెడ్డి, జిల్లా అటవీ శాఖాధికారి సతీమణి ఆర్తి, సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు ఎం పద్మ విజయభాస్కర్ రెడ్డి, ఏఐటియుసి బ్రాంచి కార్యదర్శి ఎస్ తిరుపతి, ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు మచ్చగిరి నరేందర్, సేవా సభ్యులు సొల్లు లక్ష్మి, కె శంకరమ్మ, కోమల పాల్గొన్నారు.



# గర్భాశయ క్యేన్సర్ నివారణకు హెచ్పివి టీకా

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**ప్రజాపక్షం / మంచిర్యాల :** గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ రాకుండా ముందస్తు చర్యగా హెచ్పివి వ్యాక్సిన్ ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో మున్సిపల్ మేయర్ ధరణి మధుకర్, డిప్యూటీ మేయర్ రమ్య మహేష్ తో కలిసి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 14 ఏళ్లు నిండిన బాలికలకు 99 రోజుల పాటు టీకా వేయనున్నట్లు వెల్లడించారు. టీకా వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని, దీనిపై తల్లిదండ్రులు, మహిళా సంఘాలు, ఉపాధ్యాయులకు విద్యాశాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల్లో చైతన్యం కోసం కలెక్టర్ చేతుల మీదుగా పోస్టర్లు, కరపత్రాలను విడుదల చేశారు. జిల్లాలో మొత్తం 8,150 మంది బాలికలకు టీకాలు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు వెల్లడించారు. తొలిరోజు కేజీబివి నస్పూర్,



గర్ల్స్ హైస్కూల్, మైనారిటీ పాఠశాలకు చెందిన 30 మంది బాలికలకు టీకాలు వేశారు. ప్రస్తుతం బెల్లంపల్లి, లక్షెట్టిపేట, చెన్నూర్, మంచిర్యాల కేంద్రాల్లో ఈ ప్రక్రియ కొనసాగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేటర్లు సత్యవతి శ్రీనివాస్, లక్ష్మి , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ అనిత, జిజిహెచ్ సంచాలకులు డాక్టర్ వేదవ్యాస్, డాక్టర్ భీష్మ, డాక్టర్ కరుణ, డాక్టర్ బాలాజీ, ఆర్ఎంఓ డాక్టర్ శ్రీధర్, డిపిఓ ప్రశాంతి, ఆర్ఎస్ పద్మ, అల్లాడి శ్రీనివాస్, కాకిరాల వెంకటేశ్వర్లు, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంతాల్లో రాబిన్ హుడ్ ఆర్మీ సేవా కార్యక్రమాలు

**ప్రజాపక్షం / పెంచికలపేట్ :** గిరిజన ప్రాంతాల్లోని నిరుపేద కుటుంబాలకు సహాయం చేయడం ద్వారా సమాజంలో సానుకూల మార్పు వస్తుందని కాగజ్ నగర్ రూరల్ సిఐ కుమారస్వామి తెలిపారు. కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పెంచికలపేట్ మండలం మేరెగూడ హ్యాంలెట్‌లో రాబిన్ హుడ్ ఆర్మీ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఆదివారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. హైదరాబాద్ కు చెందిన పలువురు దాతల సహకారంతో గిరిజన కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న 14 మంది విద్యార్థులకు సిజిఐ సాఫ్ట్ వేర్ కంపెనీ సౌజన్యంతో స్టడీ మెటీరియల్ అందజేశారు. అనంతరం కేజీబివి పాఠశాల విద్యార్థినులకు జగతి ఫౌండేషన్ సహకారంతో 150కి పైగా శానిటరీ నాప్ కిన్లు, పదవ తరగతి చదువుతున్న 40 మందికి పరీక్షా కిట్లను పంపిణీ



చేశారు. మేరెగూడలోని 50 గిరిజన కుటుంబాలకు నిత్యావసర సరుకుల కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రాబిన్ హుడ్ ఆర్మీ చేస్తున్న నిస్వార్థ సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అనిల్ కుమార్, రాబిన్ హుడ్ ఆర్మీ ప్రతినిధులు బూసారపు రమేష్, నవీన్, సుధామాధురి, కరీం, లక్ష్మి పాల్గొన్నారు.

# సేవలోనూ ముందున్న పోలీసులు

**ప్రజాపక్షం / పెంచికలపేట :** పోలీసులు ప్రజల భద్రతతో పాటు సామాజిక బాధ్యతలోనూ ముందుంటారని కాగజ్ నగర్ రూరల్ సిఐ కుమారస్వామి తెలిపారు. పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా పెంచికల్పేట్ పోలీసుల ఆధ్వర్యంలో ఆదివారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా ఎస్పి నితిక పంత్, కాగజ్ నగర్ డిఎస్పి వాహిదుద్దీన్ ఆదేశాల మేరకు సిజిఐ సాఫ్ట్ వేర్ కంపెనీ, జగతి ఫౌండేషన్ సహకారంతో వీటిని చేపట్టారు. ఎల్లూరు పంచాయతీ మీరగూడలోని 50 గిరిజన కుటుంబాలకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. అనంతరం పెంచికలపేట పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 14 మంది గిరిజన విద్యార్థులకు పోటీ పరీక్షల స్టడీ మెటీరియల్ అందజేశారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాల



యంకు చెందిన 40 మంది పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రిని పంపిణీ చేశారు. విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా సిఐ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసు సిబ్బంది, ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## లత ఇన్‌స్టిట్యూట్‌లో ఘనంగా వార్షికోత్సవం

**ప్రజాపక్షం / మందమర్రి :** మందమర్రి పట్టణంలోని నవోదయ, సైనిక్ లత ఇన్‌స్టిట్యూట్‌లో 2025–26 విద్యా సంవత్సర వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి రాథోడ్ రమేష్, సైకాలజిస్ట్ డాక్టర్ కవితా జయ, అజయ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.రాష్ట్రీయ మిలిటరీ స్కూల్ ప్రవేశ పరీక్షలో జాతీయ స్థాయిలో రెండో ర్యాంకు సాధించిన గౌరవ్‌ను మండల విద్యాశాఖాధికారి ప్రత్యేకంగా సన్మానించి అవార్డు అందజేశారు. అనంతరం ప్రిన్సిపల్ చారి కె. లత మాట్లాడుతూ సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షల్లో తమ విద్యార్థులు విశేష ఫలితాలు సాధించారని, 35 మందికి గాను 22 మంది 200కు పైగా మార్కులు సాధించారని తెలిపారు. డాక్టర్ కవితా జయ మహిళల ఆరోగ్యం, జీవనశైలిపై అవగాహన కల్పించారు.

## సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

### డాక్టర్ కొత్తపల్లి అనిత

**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర వెలకట్టలేనిదని, ప్రతి మహిళా తన ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ కొత్తపల్లి అనిత సూచించారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని కిమ్స్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె కేక్ కట్ చేసి ఆసుపత్రి సిబ్బందికి, మహిళా రోగులకు శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఆమె ఆకాంక్షించారు. వేడుకల్లో భాగంగా ఆసుపత్రి సిబ్బంది డాక్టర్ కొత్తపల్లి అనిత, డాక్టర్ రమ్యలను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఆసుపత్రి యాజమాన్యం, వైద్య బృందం, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## పురుషులకంటే మహిళలు ముందుండాలి

### ఘనంగా అంతర్జాతీయ మహిళాదినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/ఉట్నూర్ :** ప్రస్తుత కాలంలో అన్ని రంగాల్లో పురుషుల కంటే మహిళలు ముందుండాలని మాజీ ఎంపీపీ పంద్ర జైవంత్ రావు అన్నారు. మండలంలోని ఘన్‌పూర్ గ్రామపంచాయతీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ పంద్ర జైవంత్ రావు మాట్లాడుతూ.. మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పర్యంచ్, కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యా కమిషన్ నివేదక ఉపాధ్యాయులకు అవమానం

### టిటిఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రకాంత్

**ప్రజాపక్షం/ ఉట్నూర్:** విద్యా కమిషన్ అందించిన నివేదిక ఉపాధ్యాయులను అవమానించేలా ఉందని టీటీఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జాదవ్ చంద్రకాంత్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన రౌండ్ టేండ్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కొత్త పీఆర్సీ ఇవ్వకుండా అడ్డుకోవడమే ఈ రిపోర్ట్ ప్రధాన ఉద్దేశమని మండిపడ్డారు. సుప్రీంకోర్టు తీర్పుకు లోబడి ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న సీఆర్‌టీలు, కేజీబీవీ, గురుకుల, ఎంఆర్సీ, కాంప్లెక్సలలోని కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసును రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శామ్యూల్, డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఆత్రం భుజంగ్ రావు, టీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రకాష్, రవి, జావీందర్, విజయ్, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన మహిళలు

**ప్రజాపక్షం/ఆదిలాబాద్ అర్బన్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బెస్ట్ ఫ్రెండ్స్ సేవా వెల్ఫేర్ సోసైటీ ఆధ్వర్యంలో ఆదివారం 16 మంది మహిళలు రిమ్స్ బ్లడ్ బ్యాంక్‌లో రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి కలెకరక్తం కొరతను అధిగమించేందుకు యువత రక్తదానాన్ని ఒక ఉద్యమంలా చేపట్టాలని పిలుపునిచ్చారు. 12 వేలకు పైగా రక్తదానాలు చేయించిన సోసైటీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, సోసైసి సభ్యులు పాలకొండ శ్రీకాంత్, వాఘ్మారే దమ్మ, సానియా, పద్మ, షబానా, రాధిక, సోనీ, సంధ్య పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన మున్సిపల్ చైర్‌పర్సన్

**ప్రజాపక్షం/ఆదిలాబాద్ అర్బన్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఆదిలాబాద్ మున్సిపాలిటీకి సంబంధించిన మహిళా పారిశుద్ధ్య కార్మికులందరిని మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష సతీష్ శాలువలు పూలమాలతో సన్మానించారు. ఆదిలాబాద్ మున్సిపాలిటీలో కొనసాగుతున్న 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా ఆదివారం ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్, మున్సిపల్ సిబ్బంది కలిసి శుభ్రత పరిశుభ్రత చేపట్టారు. స్టేడియంలో వెలగని వీధి దీపాలు అన్నింటిని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆదేశాల మేరకు అప్పటికప్పుడే మున్సిపల్ సిబ్బంది సహకారంతో కొత్త వీధి దీపాలను అమర్చారు.

## మహిళా శక్తికి ఘన వందనం

### సబ్ ఇన్‌స్పెక్టర్ జి. నరేష్

**ప్రజాపక్షం / మందమర్రి :** సమాజ శాంతి భద్రతల పరిరక్షణలో మహిళా పోలీసుల పాత్ర అత్యంత కీలకమని మందమర్రి సబ్ ఇన్‌స్పెక్టర్ జి. నరేష్ తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మందమర్రి పోలీస్ స్టేషన్‌లో మహిళా శక్తిని గౌరవిస్తూ మహిళలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న మహిళా కానిస్టేబుల్‌ను సబ్ ఇన్‌స్పెక్టర్ జి. నరేష్, పోలీస్ సిబ్బంది శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళా పోలీసులు అహర్నిశలు ప్రజల సేవలో నిలుస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని, మహిళా పోలీసులు తమ ధైర్యసాహసాలతో పురుషులతో సమానంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని కొనియాడారు. ప్రతి మహిళ తన వృత్తిలో ప్రతిభ కనబరుస్తూనే సమాజ అభివృద్ధికి దోహదపడాలని కోరారు. మహిళా సిబ్బందికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

## ఆస్తి పన్ను వసూళ్లకు సహకరించండి

**ప్రజాపక్షం/భైంసా :** భైంసా పట్టణంలో ప్రజలు ఆస్తి,నీటి పన్ను బకాయిలను చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని చైర్మన్ తుమ్మొల్ల దత్తాత్రి కోరారు.ఆదివారం భైంసాలోని రాహుల్ నగర్ లో పన్ను వసూళ్ల ప్రక్రియను పరిశీలించారు.పెండింగ్ బకాయిలను సకాలంలో చెల్లించాలని కోరారు.కాలనీల్లో నెలకొన్న సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామని వెల్లడించారు.ఆయన వెంట కౌన్సిలర్లు రాహుల్,ప్రవీణ్ ఉన్నారు.

## ఘనంగా సాధు సమ్మేళన కార్యక్రమం

**ప్రజాపక్షం/నేరడిగొండ :** నేరడిగొండ మండలం లోని తేజాపూర్ గ్రామంలో రెడ్డి ఫంక్షన్ హాల్‌లో మార్చ్ 8 నుండి 11 వరకు జరిగే వేదాంత విజ్ఞాన సాధు సమ్మేళన మహా సభలను శివానంద భారతి స్వామి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.పురవీధుల గుండా భక్తిశ్రద్ధలతో భజన ఊరేగింపు నిర్వహించి మానవుని అభివృద్ధి మేధాశక్తి ప్రస్తుత పరిస్థితులలో జీవిస్తున్న మానవ సంబంధాలు ప్రపంచ జీవరాసులలో కెల్ల మానవునికి ఉన్న అత్యంత విలువైన ప్రాధాన్యతను భక్తులకు ప్రబోధించారు.మానవజన్మ సార్ధకతకు ఆధ్యాత్మిక చింతన ప్రతి ఒక్కరు అలవర్చుకొని మెదలాలని సూచించారు.ఈ పెద్ద ఎత్తున సాధుసంతులు పాల్గొని వారి వారి ప్రవచనాలను భక్తులకుకార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సమాజ నిర్మాణంలో మహిళ ప్రాముఖ్యత

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** మహిళలను గౌరవించిన చోట సిరి సంపదలు ఉంటాయని ఖానాపూర్ మండల రాజురా గ్రామ సర్పంచ్ చేగంటి మల్లేష్ అన్నారు.ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీలో ఆవరణలో పంచాయతీ కార్యదర్శి ఏఎస్ఎంలు అంగన్వాడీ టీచర్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు.తన వారి కోసం అహర్నిశలు శ్రమించి,అవమానాలు సహించి వారి భవిష్యత్తు కోసం తన ఇంటిని నందనవనం చేసే ఉప సర్పంచ్,వసంత,పంచాయతి సెక్రటరీ రాని వర్కర్ జ్యోతి,ప్రభాకర్,భీమేష్,నర్సారెడ్డి,సంజీవ్ ,ప్రవీణ్ పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ నవీన్‌ను సన్మానం

**ప్రజాపక్షం/భైంసా :** భైంసా మున్సిపల్ కమిషనర్ నవీన్ బాధ్యతలు తీసుకోవడం పట్ల ఆది వారం చైర్మన్ దత్తాత్రి కౌన్సిలర్ ప్రవీణ్. దిలీప్ మాజీ కౌన్సిలర్ రవి ఆయను ఘనంగా సన్మానించారు.

# ప్రజా పాలనతోనే సమగ్ర అభివృద్ధి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాపక్షం / లక్షెట్టిపేట :** 14 ఏళ్ల వయసు నిండిన ప్రతి బాలిక హెచ్పివి వ్యాక్సిన్ తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. ఆదివారం లక్షెట్టిపేట మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుతో కలిసి ఆయన హెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల పాటు ఈ వ్యాక్సినేషన్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. తల్లిదండ్రుల అనుమతితో బాలికలకు టీకా అందించాలని, దీనివల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని స్పష్టం చేశారు. మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ద్వారా తాగునీరు అందిస్తామన్నారు. అర్హులైన లబ్ధిదారులకు గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, పింఛన్లు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం పట్టణంలోని 4, 10 వార్డుల్లో జరుగుతున్న పనుల పురోగతిని వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దిలీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ విజయ్, మున్సిపల్ చైర్ పర్సన్ దొంత అంజలి, వైస్ చైర్ పర్సన్ రాజేశ్వరి పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన మహిళలతోనే ఆరోగ్యవంతమైన సమాజం

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాపక్షం / నస్పూర్ :** ఆరోగ్యవంతమైన మహిళల ద్వారానే ఆరోగ్యవంతమైన సమాజం రూపొందుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని కాలేజీ రోడ్డులో గల మాతా శిశు సంరక్షణ కేంద్రంలో హెచ్పివి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 14 సంవత్సరాల నుండి 15 ఏళ్ల వయసు కలిగిన బాలికలు తప్పనిసరిగా హెచ్పివి వ్యాక్సిన్ తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గర్భాశయ క్యాన్సర్ నివారణకు ఈ వ్యాక్సిన్ ఎంతో ఉపయోగపడుతుందని, దీనివల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని కలెక్టర్ వివరించారు. జిల్లాలో 8 వేల 150 మంది బాలికలకు వ్యాక్సిన్ అందించడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. మంచిర్యాల మాతా శిశు ఆసుపత్రితో పాటు బెల్లంపల్లి, లక్షెట్టిపేట, చెన్నూర్ సామాజిక ఆరోగ్య కేంద్రాలలో ఈ వ్యాక్సిన్ ఉచితంగా లభిస్తుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, మహిళా సంఘాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడ ప్రతులు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అనిత, ప్రభుత్వ ఆసుపత్రి సంచాలకులు డాక్టర్ వేదవ్యాస్, వైద్యాధికారులు బాలాజీ, భీష్మ, శ్రీధర్, ప్రశాంతి, పద్మ, అల్లాడి శ్రీనివాస్, కాకిరాల వెంకటేశ్వర్లు, బుక్క వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# అటవీ అగ్నిప్రమాదాల నివారణకు ప్రజలకు విజ్ఞప్తి



**ప్రజాపక్షం/బోథ్ :** బోథ్ అటవీ రేంజ్ పరిధిలోని ప్రజలకు,రైతులకు,పశువుల కాపరులకు గ్రామస్థులకు అటవీ శాఖ తరపున విజ్ఞప్తి చేసినా అటవీ శాఖ అధికారి ప్రణయ్.ఈ సందర్భంగా మాట్లాడుతూ అటవీ ప్రాంతాలలో అటవీ సమీపంలోని వ్యవసాయ భూములలో ఎట్టి పరిస్థితుల్లోనూ మంటలు పెట్టవద్దు అని,ప్రస్తుత వేసవి కాలంలో అటవీ అగ్నిప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది.పంట అవశేషాలను కాల్చడం,నిర్లక్ష్యంగా బీడీలు/సిగరెట్లు వేయడం,మేత కోసం ఉద్దేశపూర్వకంగా మంటలు పెట్టడం వంటి కారణాల వల్ల అటవీ అగ్నిప్రమాదాలు సంభవిస్తున్నాయి అని తెలిపారు.ఇవి అటవీ సంపదకు,వన్యప్రాణులకు,సమీప గ్రామాలకు తీవ్రమైన నష్టం కలిగిస్తాయి అని అన్నారు.అటవీ ప్రాంతాల్లో మంటలు పెట్టడం భారత అటవీ చట్టం,1927 ఇతర సంబంధిత చట్టాల ప్రకారం శిక్షార్హమైన నేరం.అటవీ అగ్నిప్రమాదాలకు కారణమైన వ్యక్తులపై జరిమానాలు,నష్టపరిహారం వసూలు చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి అని తెలిపారు.అటవీ అగ్నిప్రమాదాల నివారణలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడానికి అటవీశాఖ ప్రోత్సాహకాలను ప్రకటించింది.అటవీ అగ్నిప్రమాదాలను అడ్డుకున్నా,అర్పడంలో సహాయం చేసిన స్వచ్ఛంద సేవకులకు 1000 రూపాయలు అగ్ని ప్రమాదాలపై సమయానికి సమాచారం అందించిన వ్యక్తులకు రూ.1000 నగదు బహుమతి ఇవ్వబడుతుంది అని తెలిపారు.అటవీ సిబ్బందికి సహకరించి అగ్నిప్రమాదాల నివారణలో భాగస్వామ్యం అవ్వండి అని అన్నారు.అడవులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత.ప్రజల సహకారంతోనే అటవీ అగ్నిప్రమాదాలను నివారించి ప్రకృతి సంపదను రక్షించవచ్చు అని అన్నారు.అటవీ అగ్నిప్రమాదాల సమాచారం ఫారెస్ట్ రేంజ్ ఆఫీస్,బోథ్ ఫోన్ నంబర్ : 8500074648 ను సంప్రదించాలని అటవీ రేంజ్ అధికారి ప్రణయ్ తెలిపారు.

# మయస్తీనియా గ్రేవిస్ వ్యాధి రోగికి దత్తత తీసుకున్న జిడిఆర్ మెమోరియల్ ట్రస్ట్..

**ప్రజాపక్షం/భైంసా :** ముధోల్ మండలంలోని విట్టోలి గ్రామానికి చెందిన మయస్తీనియా గ్రేవీస్() వ్యాధి రోగికి జిడిఆర్ మెమోరియల్ ట్రస్ట్ దత్తత తీసుకున్నది.ఇటీవల జిడిఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విట్టోలి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినప్పుడు ద్యావరీ సత్యగంగ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ అనిల్ కుమార్ జాదవ్ కు తన వ్యాధి గురించి చెప్పింది.2001 నుంచి ఈ వ్యాధితో బాధపడుతున్నానని చెప్పగ,ఆమె చెప్పిన వ్యాధి లక్షణాలను బట్టి ఆమెకు వచ్చినది మయస్తీనియా గ్రేవిస్ వ్యాధి అని నిర్ధారించారు.జీవితాంతం మందులు వాడాలని తెలిపారు.జీవితాంతం మందులు వాడటానికి తనకు ఆర్థిక స్తోమత లేదని,తనకు భర్త కూడా లేదని,ఇద్దరు పిల్లలను పోషించడమే భారంగా మారిందని తన ఆవేదన వ్యక్తం చేసింది.మానవతా దృక్పథంతో సత్యగంగకు జీవితాంతం ట్రస్ట్ ఆధ్వర్యంలో మందులు ఉచితంగా అందిస్తామని డాక్టర్ అనిల్ కుమార్ జాదవ్ హామీ ఇచ్చారు.అందులో భాగంగానే ప్రతి ఆరు నెలలకు ఒక సారి ఆరు నెలలకు సరిపడ మందులను అందిస్తామని తెలిపి ఆదివారం ట్రస్ట్ చైర్మన్ డా.అనిల్ కుమార్ జాదవ్ ట్రస్ట్ కార్యాలయంలో మందులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పాటిల్,సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చొండి రాజేశ్వర్,విట్టోలి గ్రామ పెద్దలు పాపేశ్వర్ పాటిల్,ఆరె మరాఠా నాయకులు కంఠలే రఘువీర్ పాటిల్ తో పాటు పలువురు పాల్గొన్నారు.కష్టపడడం,సరిగా మాట్లాడలేకపోవడం,కాళ్లు,చేతుల కండరాల బలహీనతకు గురి అవుతాయని తెలిపారు.ఇది ప్రాణాంతకమైన వ్యాధికాక పోయినప్పటికీ ఈ వ్యాధి సోకిన వారు గురిఅవుతారని తెలిపారు.

# పాలిసెట్ నమూనా పరీక్ష విజయవంతం

### రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ పటేల్



**ప్రజాపక్షం / మందమర్రి :** పదో తరగతి విద్యార్థుల ప్రతిభను పరీక్షించేందుకు పటేల్ విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పాలిసెట్ 2026 మెగా గ్రాండ్ టెస్ట్ విజయవంతమైందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీరటి రామ్ ప్రసాద్ పటేల్ తెలిపారు. సృష్టి ఇన్ స్టిట్యూట్ మద్దతుతో నిర్వహించిన ఈ పరీక్షకు సుమారు 200 మంది విద్యార్థులు హాజరై తమ ప్రతిభను చాటుకున్నారని వెల్లడించారు. విద్యార్థులు రాబోయే పాలిసెట్ పరీక్షలకు సన్నద్ధం కావడానికి నమూనా పరీక్ష ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పాలిసెట్ ఫలితాల్లో మంచి ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల అభ్యున్నతి కోసం మరిన్ని విద్యా సంబంధిత కార్యక్రమాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పటేల్ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర నాయకులు రాకేష్ పటేల్, తిరుపతి పటేల్, ఆశిష్ కుమార్, విఘ్నేష్, ఉదయ్ పటేల్, సభ్యులు పాల్గొన్నారు.

# మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం క్షేమం



**ప్రజాపక్షం / మంచిర్యాల టౌన్ :** మహిళ కుటుంబానికి ప్రధాన స్తంభమని, ఆమె ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబ సభ్యులంతా క్షేమంగా ఉంటారని మంచిర్యాల విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ రాజన్న తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని హైటెక్ సిటీలో ఉన్న మైత్రి యోగా నేచర్ క్యూర్ సెంటర్ లో నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆరోగ్యానికి యోగా, నేచర్ క్యూర్ చికిత్సలు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ప్రతి మహిళ యోగా నేర్చుకొని ప్రకృతి వైద్య సూత్రాలను జీవితంలో అనుసరించడం ద్వారా ఆరోగ్యంగా, ఆనందంగా జీవించగలరని సూచించారు. నేచర్ క్యూర్, యోగా వైద్యులు డాక్టర్ సమీర రెడ్డి, డాక్టర్ సుకుమార్ కెఎన్ మహిళలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. నిత్య జీవితంలో యోగా సాధన చేయడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని వివరించారు. కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. సమాజ సేవలో చురుగ్గా పాల్గొంటున్న మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు, సిబ్బంది పాల్గొన్నారు.

# గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్‌పివి టీకా

**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** మహిళల్లో వచ్చే గర్భాశయ క్యాన్సర్ నివారణకు ప్రభుత్వం ఉచిత హెచ్‌పివి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని చేపట్టిందని మున్సిపల్ చైర్ పర్సన్ షహీన్ సుల్తానా తెలిపారు. ఆదివారం కాగజ్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో ఈ వ్యాక్సినేషన్ ప్రక్రియను ఆమె ప్రారంభించారు. అర్హులైన వారు ఆన్లైన్ ద్వారా లేదా నేరుగా సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## తడి, పొడి చెత్తపై అవగాహన

ప్రజాపక్షం/భీమ్‌గల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చేపడుతున్న ప్రజాపాలనలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రిన్సిపాల్ సెక్రెటరీ, సంచాలకులు, పురపాలక పరిపాలన శాఖ ఆదేశాల మేరకు 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రజాపాలనప్రగతి ప్రణాళికలో భాగంగా 3వ రోజు ఆదివారం వివిధ వార్డులలో తడి, పొడి చెత్తపై అవగాహన నిర్వహించినట్లు చైర్‌పర్సన్ బోదిరే నాగమణి స్వామి తెలుపుతూ మాట్లాడారు. తడి, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనానికి ఇవ్వాలన్నారు. వైస్‌చైర్‌పర్సన్ సంటిలత నర్సయ్య, కౌన్సిలర్లు, ఆఫీసర్స్, మెప్మా, సానిటేషన్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ఒకరి అదృశ్యం

ప్రజాపక్షం/భీమ్‌గల్: ఆర్మూర్‌కు చెందిన మామిడి చిన్న సాయన్న భీమ్‌గల్‌కు వచ్చిన ప్పటి నుంచి తిరిగి రాలేదని ఆచూకీ తెలిసిన వారు తమకు ఫిర్యాదు చేయాలని పోలీసులు తెలిపారు. తెల్లధోతి, బ్లూకలర్ షర్ట్ వేసుకుని నల్లని దుప్పటి కప్పుకుని ఉన్నాడని, ఎవరైనా ఆచూకీ తెలిస్తే 87126 59866, 8712659766 లను సంప్రదించాలన్నారు.

## తడి, పొడి చెత్తను వేరుగా ఇవ్వాలి

ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి : మండలంలోని చౌటపల్లి గ్రామంలో ఆదివారం ప్రజాపాలన ప్రగతి 99 రోజుల కార్యాచరణలో భాగంగా తడి, పొడి చెత్తను వేరు చేసి ఇళ్ల వద్దకు వచ్చే వాహనాలను అందించాలని ఎంపీడీఓ చింతరాజ శ్రీనివాస్, సర్పంచ్ మహబూబ్ ప్రజలకు అవగాహన కల్పించారు. పరిశుభ్రంగా ఉంచుకోవాలని, డ్రైనేజీలో ఎలాంటి చెత్త వేయవద్దన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ సదాశివ, కార్యదర్శి శివ, వార్డు మెంబర్లు, మహిళ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఇళ్ల గృహ ప్రవేశంలో పాల్గొన్న మానాల

ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి : మండలంలోని నాగాపూర్‌లో ఉపసర్పంచ్ శశిధర్ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశంలో మానాల మోహన్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుంకేట రవి, సర్పంచ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తీపిరెడ్డి శ్రీను, నాయకులు రాజేంద్రప్రసాద్, మల్లయ్య, నాగరాజు, జగదీష్, అజ్మత్‌పాషా, అరవింద్, బాలు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవ వేడుకలు

ప్రజాపక్షం/మాక్లూర్ :అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మాక్లూర్ ఎస్సై రాజశేఖర్ ఆధ్వర్యంలో మహిళా సిబ్బందిని శాలువతో సన్మానించి కేక్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మహిళలు నేటి సమాజంలో అన్ని రంగాల్లో ప్రతిభ కనబరుస్తూ దేశాభివృద్ధికి విశేషంగా తోడ్పడుతున్నారన్నారు. అత్యంత కఠినమైన వ్యవస్థల్లో కూడా మహిళా సిబ్బంది సమర్థవంతంగా తమ విధులు నిర్వహిస్తూ మంచి గుర్తింపు పొందుతున్నారని అభినందించారు. ఈ సందర్భంగా డబ్ల్యుఎస్ఐ పీరుబాయి, ఉమెన్ పీసీలు లక్ష్మీ ప్రసన్న, రచితలను శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో పిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

ప్రజాపక్షం/బైంసా : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జేసీఐ నిర్మల్ స్ఫూర్తి ఆధ్వర్యంలో బైంసా ప్రాంతంలో మహిళలకు ఆత్మీయ సత్కారం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.సమాజ నిర్మాణంలో మహిళలు పోషిస్తున్న కీలక పాత్రను గుర్తిస్తూ,వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న మహిళలను ఈ సందర్భంగా అభినందించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో బైంసా రూరల్ సబ్ ఇన్స్‌పెక్టర్ సుప్రియ,దేగాం గ్రామ సర్పంచ్ సుష్మా రెడ్డి,నర్సు వందన,అడ్వకేట్ మాధవి,ఎక్సైజ్ శాఖ మహిళా అధికారులు,ఆశా కార్యకర్తలు ఉపాధ్యాయినులను ప్రత్యేకంగా ఆహ్వానించి శాలువా,పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు.మహిళలు కుటుంబం మాత్రమే కాకుండా సమాజ అభివృద్ధి,శాంతి భద్రతలు,ఆరోగ్య సేవలు,న్యాయ రంగం,విద్యా రంగాల్లో విశేషంగా సేవలందిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని జేసీఐ సభ్యులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో జేసీఐ నిర్మల్ స్ఫూర్తి ఫౌండర్ ప్రెసిడెంట్ జేసీ వాడేకర్ లక్ష్మణ్ మాట్లాడుతూ,మహిళలు సమాజానికి బలమైన ఆధారం అని,వారి సేవలను గుర్తించి గౌరవించడం జేసీఐ సంస్థ యొక్క బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జేసీ అనిల్ (ట్రెజరర్),జేసీ జి.సాయినాథ్(వైస్ ప్రెసిడెంట్‌కమ్యూనిటీ డెవలప్మెంట్),జేసీ రమేష్ కె.తదితర జేసీఐ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

నిర్మల్ రూరల్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం నిర్మల్ రూరల్ మండలంలోని నీలాయిపేట్ గ్రామ పంచాయతీలో మహిళా దినోత్సవ



వేడుకలను ఘనంగా నిర్వహించారు.గ్రామ సర్పంచ్ గొట్టం సుమలత బీమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామంలోని మాతృమూర్తులు సమాజానికి అందిస్తున్న సేవలను గుర్తించి,వారిని ప్రత్యేకంగా గౌరవించుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కుటుంబ అభివృద్ధిలోనూ,గ్రామ ప్రగతిలోనూ మహిళల పాత్ర వెలకట్టలేనిది కొనియాడారు.గ్రామంలో వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న మహిళా సిబ్బందిని,మాతృమూర్తులను అ సందర్భంగా గ్రామ పంచాయతీ పక్షాన ఘనంగా సన్మానించి,అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు,వీఓ,డ్వాక్రా సంఘ లీడర్లు,ఎస్.హెచ్.సి స్టాఫ్,ఆశా వర్కర్లు,స్కూల్ చైర్మన్,పాఠశాల సిబ్బంది,గ్రామ పంచాయతీ కార్యదర్శి,పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# నీతి ఆయోగ్ 'బెస్ట్ ప్రాక్టీసెస్'కు పెంబి ఎంపిక

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్..

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక కార్యక్రమమైన నీతి ఆయోగ్ ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రామ్ కింద నిర్వహించే 'బెస్ట్ ప్రాక్టీసెస్'' సెమినార్‌కు జిల్లాలోని పెంబి ఆస్పిరేషనల్ బ్లాక్ ఎంపికైనట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.సోమవారం (మార్చి 09) ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో జరిగే ఉన్నత స్థాయి సెమినర్‌లో పెంబి బ్లాక్ సాధించిన ప్రగతిని ప్రత్యేకంగా ప్రదర్శించనున్నట్లు పేర్కొన్నారు.విద్య,వైద్యం,వ్యవసాయం, మహిళా సాధికారత,మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి కీలక రంగాల్లో పెంబి మండలం గణనీయమైన పురోగతి సాధించినందుకు ఈ అవకాశం దక్కిందన్నారు.తెలంగాన రాష్ట్రం నుంచి నిర్మల్,జోగులాంబ గాద్వాల జిల్లాలు



మాత్రమే ఈ సెమినార్‌కు ఎంపిక కావడం జిల్లాకు గౌరవకరమని తెలిపారు.పెంబి బ్లాక్ లో అమలవుతున్న ఉత్తమ విధానాలు,సామాజిక అభివృద్ధి కార్యక్రమాలను జాతీయ వేదికపై ప్రదర్శించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.

## అన్నింటా ఆమె

### అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు

ప్రజాపక్షం/నిజామాబాద్ : అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారు. అనడానికి ఈ మహిళలే నిదర్శనమని అన్నింటా ఆమె అన్నట్లుగా పెట్రోల్ బంకుల్లో సైతం ఉద్యోగాలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రజాపక్షం పలకరించగా వారి వివరాలు వెల్లడించారు. నిజామాబాద్‌లో గతంలో పురుషులు మాత్రమే కనిపించేవారు. ప్రస్తుతం ఇక్కడ పని చేస్తూ మెప్పిస్తున్నారు. దాదాపు 9 గంటలు పని చేస్తే 9 నుంచి 12 వేల వరకు సంపాదిస్తున్నామని చెప్పారు. ప్రజాపక్షం తరపున మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళ నీకు వందనం.

## సిసిరోడ్డు పనులు ప్రారంభం

ప్రజాపక్షం/ఆర్మూర్ : మండలంలోని ఖానాపూర్ గ్రామంలో సర్పంచ్ బోదాసు నర్సింలు ఆధ్వర్యంలో 10 లక్షలతో కొత్త ప్లాట్లలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం నియోజకవర్గ ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్‌కుమార్ ఆదివారం భూమిపూజ చేసి ప్రారంభించి మాట్లాడారు. గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, నిరుద్యోగులకు 55 వేల ఉద్యోగాలు గృహాలకు ఉచిత కరెంట్ కల్పించిన ఘనత సిఎంకు దక్కుతుందన్నారు. సంజీవ్ పార్డీమ్, ఎంపీటీసీ మల్లన్న, నాయకులు చిట్టిరెడ్డి, జిమ్మి రవి, మాజీ కౌన్సిలర్ మురళి, ప్రవీన్, నటరాజ్ పాల్గొన్నారు.

## మహిళలు ఆరోగ్యం, విద్య, సేవా రంగాల్లో విశిష్టమైన పాత్ర

ప్రజాపక్షం/నిజామాబాద్ : మహిళలు ఆరోగ్యం, విద్య, సేవా రంగాల్లో విశేషమైన పాత్ర పోషిస్తున్నారని హాస్పిటల్ చైర్మన్ బొద్దు రాజేంద్రప్రసాద్ అన్నారు. నగరంలోని ఆరెపి సూపర్‌స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో హాస్పిటల్ చైర్మన్ బొద్దుల రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో వైద్యులు, మహిళా సిబ్బంది, స్టాఫ్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళల సేవలను సమాజ నిర్మాణంలో పాత్రను గుర్తు చేసుకుంటూ ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. మహిళల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవటం చాలా అవసరమన్నారు. కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

## చెత్త సేకరణలపై అవగాహన

ప్రజాపక్షం/ఆర్మూర్ : మండలంలోని హరిపూర్ గ్రామంలో ఆదివారం సర్పంచ్ పార్డీమ్ మనీషా సంజీవ్ ఆధ్వర్యంలో మహిళలకు ఇంటింటికి వెళ్లి తడి, పొడి చెత్త సేకరణపై అవగాహన కల్పించి మాట్లాడారు. పాడై పోయిన ఆహార పదార్థాలు వంట చేసేటప్పుడు కట్ చేసిన మిగులు వ్యర్థాలు, కుళ్లిపోయిన కూరగాయలు, పండ్లు లాంటి తడి చెత్త ఒక బుట్టలో, చిత్తు కాగితాలు, పాల ప్యాకెట్స్, బాటిల్స్, షాంపుబాటిల్స్ ఊడ్చిన దుమ్ము లాంటి పొడి చెత్త ఒక బుట్టలో వేర్వేగా వేస్తూ గ్రామపంచాయతీ ట్రాక్టర్‌లో వేయాలన్నారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

## బాలికల భద్రతకు 'పోక్సో' చట్టం రక్ష

### జిల్లా ప్రాజెక్టు కోఆర్డినేటర్ శరత్ కుమార్

ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్మల్ జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పులే బాలికల విద్యాలయంలో మహిళల హక్కులు,భద్రతపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.విజన్ స్వచ్ఛంద సంస్థ,యాక్సెస్ టు జస్టిస్ వారి సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు కోఆర్డినేటర్ శరత్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.మహిళల గౌరవం,సమానత్వం, భద్రత అనేది సమాజంలో ఎంతో ముఖ్యమని,బాలికలు తమ హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. ముఖ్యంగా బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ,18 సంవత్సరాల లోపు అమ్మాయిలకు వివాహం చేయడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు.బాలికలపై జరిగే లైంగిక నేరాలను అరికట్టేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన పోక్సో చట్టం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఏదైనా సమస్య ఎదురైనప్పుడు భయపడకుండా తల్లిదండ్రులకు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలని,అత్యవసర సమయాల్లో చైల్డ్ లైన్ 1098,మహిళా హెల్ప్‌లైన్ 181 సేవలను వినియోగించుకోవాలని సూచించారు.కమ్యూనిటీ మొబిలైజర్లు,హారిక,గంగాధర్,విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి పలు అంశాలను వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు,ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పూరి బయలుదేరిన నిర్మల్ ఆర్టీసీ బస్సు

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : ఆర్టీసీ నిర్మల్ నుండి అన్నవరం,సింహాచలం,అర్సవెల్లి,కోణార్క్,పూరిజగన్నాథ్,ద్వారకా తిరుమల ప్రత్యేక యాత్ర బస్సును డిపోమేనేజర్ కే.పండరి ప్రారంభించారు.ఈ యాత్ర 6 రోజులు సాగుతుందని తెలిపారు.యాత్ర బస్సులకు ప్రయాణికుల నుండి మంచి స్పందన ఉందని ఎప్రిల్ మాసంలో అయోధ్య,కాశి,రామేశ్వరం,గోవా టూర్ లు పెడతామని ప్రయాణికులు ఇలాగే ఆదరించాలని ఆయన కోరారు.కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ దేవాపాల,ఎస్.టి.ఐ శకుంతల స్టేషన్ మేనేజర్ వి.జి.రెడ్డి,నానీ,టి.వి.రమణ భక్తులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిజిహెచ్‌లో 'హెచ్‌పివి' వ్యాక్సినేషన్ షురూ..

### ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ అప్పాల కావ్య..

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : క్యాన్సర్ రహిత సమాజమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జిజిహెచ్) లో ఆదివారం ఘనంగా ప్రారంభించారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ అప్పాల కావ్య గణేష్ చక్రవర్తి ముఖ్య అతిథిగా హాజరై,వ్యాక్సినేషన్ ప్రక్రియను ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ..మహిళల్లో వచ్చే గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ను నివారించడంలో ఈ హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఎంతో కీలకమని పేర్కొన్నారు.మహిళల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని,అర్హులైన వారందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఆసుపత్రిలో వైద్య సేవలను పర్యవేక్షిస్తూ,రోగులకు మెరుగైన సేవలందించాలని వైద్య సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డిఎం అండ్ హెచ్ఓ) డాక్టర్ రాజేందర్,ఆసుపత్రి సూపరింటెండెంట్,వివిధ విభాగాల డాక్టర్లు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బోథ్ ప్రభుత్వ హాస్పిటల్‌లో హ్యూమస్ పాపిల్లో మా వైరస్ వ్యాక్సిన్ ప్రారంభోత్సవం

ప్రజాపక్షం/బోథ్ : గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ను నివారించడానికి ప్రవేశపెట్టిన హ్యూమన్ పాపిల్లో మా వైరస్ వ్యాక్సిన్ ఆదివారం బోథ్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బోథ్ గ్రామపంచాయతీ సర్పంచ్ కుర్మే అన్నపూర్ణ మహేందర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ 14 నుండి 15 సంవత్సరాల బాలికలందరూ విధిగా ఈ వ్యాక్సిన్ తీసుకోవాలని,ఈ వ్యాక్సిన్ వల్ల ఎటువంటి దుష్పరిణామాలు సంభవించవని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో బోథ్ ఉప సర్పంచ్ పుంద్రు విజయలక్ష్మి,బోథ్ సివిల్ ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ రవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నవీన్ రెడ్డి,మితిలేష్,సూపర్వైజర్స్ కవిత,సంధ్య,ఏఎస్ఎంలు సుమంగళ,పావని,మనోజ్,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోదూరులో మద్యం దుకాణానికి వేలం పట్టించుకోని అధికారులు

**ప్రజాపక్షం/ ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదూరు గ్రామంలో గత నెలలో గ్రామ అభివృద్ధి కమిటీ పేరుతో మద్యం దుకాణానికి వేలం పాట నిర్వహించినట్లు తెలిసింది. వి డి సి నిర్వహించిన వేలంలో అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి రూ.8.20 లక్షలకు దుకాణాన్ని దక్కించుకున్నట్లు సమాచారం .గ్రామాల్లో మద్యం దుకాణాలు మాత్రమే కాకుండా చికెన్ సెంటర్లు, కూల్ డ్రింక్స్ వంటి వ్యాపారాలకూ వీడీసీ ఆధ్వర్యంలో వేలంపాటలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. వేలం దక్కించుకున్న వారు తమ ఇష్టానుసారంగా ధరలు పెంచి అమ్ముతున్నారని గ్రామస్తులు అంటున్నారు.గ్రామ అభివృద్ధి కమిటీకి చెల్లించకపోతే వ్యాపారాలపై ఆంక్షలు విధించడం, వ్యతిరేకిస్తే సామాజిక బహిష్కరణ వంటి ఘటనలు అనేకం ఉన్నాయి. ఈ వ్యవహారంపై అధికారులకు సమాచారం ఉన్నప్పటికీ చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సంబంధిత శాఖలు స్పందించి గ్రామ అభివృద్ధి కమిటీపై చట్టపరమైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఎస్ ఐ జి నవీన్ కుమార్ ఇబ్రహీంపట్నం : గోదూరు వి డి సి వేలంపాటపై ప్రజాపక్షం ఎస్ ఐ. నవీన్ కుమార్‌ను ఫోన్ ద్వారా సంప్రదించగా గోదూరు గ్రామంలో వి డి సి వేలంపాట నిర్వహించినట్లు తమ దృష్టికి వచ్చిందని త్వరలోనే విడిసి సభ్యులను బైండోవర్ చేస్తామని తెలిపారు.

## ఘనంగా మహిళా దినోత్సవం

**ప్రజా పక్షం/పెగడపల్లి :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నరసింహునిపేట,మ్యాకవెంకయ్యపల్లి గ్రామ పంచాయతీలలో సర్పంచులు సంధి రాజమణి, జీల రాకేష్ ఆదివారం మహిళలను సన్మానించారు .గ్రామాలలోని మహిళా సంఘాల సభ్యులు ,అంగన్వాడీ కార్యకర్తలు,ఆశ వర్కర్లు మరియు వివిధ రంగాలలో సేవలందిస్తున్న మహిళలను శాలువాలతో సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్ లు మాట్లాడుతూ మహిళలు సమాజ అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని తెలిపారు.మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లి మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు,గ్రామ పెద్దలు,ప్రజాప్రతినిధులు,మహిళా సంఘాల సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఆదివారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు చేపట్టారు.ఈనెల 6వ తేదీ నుంచి రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలనే ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆదివారం ముత్తారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో 99రోజుల ప్రజాపాలనప్రగతి ప్రణాళికల కార్యాచరణలో భాగంగా తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యాలయ పరిసరాల పరిశుభ్రత రికార్డుల సక్రమ నిర్వహణ తోపాటు కార్యాలయం ఆవరణంలోని చెత్త చేదారం సేకరణ,పిచ్చి మొక్కలను తలగించి తహశీల్దార్ కార్యాలయ భవనాన్ని శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఇబ్బందితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎడపల్లి సమస్యలపై ప్రభుత్వ ముఖ్య సలహాదారుకు ఉప సర్పంచ్ విన్నపం

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి గ్రామ పంచాయతీలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామ ఉప సర్పంచ్ మచ్చుకూరు గంగాధర్ ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారులు పొద్దుటూరి సుదర్శన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు సమస్యలతో కూడిన వినతి పత్రంను అందచేసి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు గ్రామ పంచాయతీలో జూనియర్ అసిస్టెంట్, బిల్ కలెక్టర్ పోస్టులు ఖాళీగా ఉండటంతో పరిపాలన పరంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. గ్రామంలోని కొన్ని చోట్ల బోర్లు లేకపోవడం వల్ల నీటి ఎద్దడి ఏర్పడుతోందని, అలాగే మురికి నీటి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చాల్సిన అవసరం ఉందని కోరారు. ఉప సర్పంచ్ విన్నపంపై సుదర్శన్ రెడ్డి సానుకూలంగా స్పందించారు.



ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఆయన హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఏఎంసీ డైరెక్టర్ బొబ్బిలి శ్రీనివాస్, మస్తాన్, నవీన్, గోపి, పురం శేఖర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి కాలువలో జంతు వ్యర్థాల డంపు

### దుర్వాసనతో వాహనదారులకు ఇక్కట్లు

**ప్రజాపక్షం/ఎడపల్లి:** వ్యాపారాస్తుల నిర్లక్ష్యం... అధికారుల చిన్నచూపు వెరసి వాహనదారులు, ప్రయాణీకులు, రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతున్నాయి. ఎడపల్లి మండలంలోని ఠాణాకలాన్ గ్రామ శివారులోని అలీసాగర్‌బాపు నగర్ రోడ్డు మార్గంలోని వ్యవసాయ సాగు నీటి కాలువల్లో మాసం విక్రయదారుల జంతు కళేబరాలను, వ్యర్థాలను వేయడంతో అవి కుళ్లిపోయి భరించలేని దుర్గంధంర వెదజల్లుతోందని, దీంతో అటువైపుగా వెళ్లే ప్రయాణీకులు, పంట పొలాల్లో పనిచేసే కూలీలు, రైతులు పడే బాధలు వర్ణనాతీతమని గ్రామస్తులు పేర్కొంటున్నారు. అంతేకాకుండా వీధి కుక్కలు సైతం వాటిని తిని రాక్షసంగా ప్రవర్తిస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాంసం వ్యాపారాస్తులు తాము విక్రయించే కోళ్లు, మేకల వ్యర్థాలను పెద్ద ఎత్తున రహదారి పక్కనే పారవేయడంతో కుళ్లిపోయి వ్యర్థాలు దుర్వాసనను వెదజల్లుతున్నాయి. గ్రామాల్లో కొనసాగే సంతకు చుట్టు పక్కల గ్రామాల ప్రజల నిత్యావసర సరుకులు, మాంసాన్ని పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తుంటారు. దీంతో విక్రయదారులు, కోళ్లను, మేకలను కోసి వ్యర్థాలను నిర్లక్ష్యంగా ప్రధాన రహదారి పక్కనే సాగునీటి కాలువల్లో వేయడంతో ప్రజలకు తిప్పలు తప్పడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అలాగే



సమీప పంట పొలాల్లో వ్యవసాయ పనులకు వెళ్లే కూలీలు, రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది. గాలి, నీరు కలుషితం అవుతున్నాయని, వీటి కారణంగా పలువురు కూలీలు అస్వస్థతకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ నీటిని తాగడం వల్ల నోరులేని జీవాలు రోగాల బారిన పడుతున్నాయి. ఈ రహదారి వెంట మండల, గ్రామ స్థాయి అధికారులు ప్రతిరోజు వెళ్తున్నా ముక్కు మూసుకొని వెళ్తున్నారే తప్పా జంతు కళేబరాలను, వ్యర్థాలను డంప్ చేయకుండా నిలువరించలేకపోతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అంతేగాకుండా నిజామాబాద్ పట్టణం నుంచి సైతం పెద్ద ఎత్తున జంతు కళేబరాలను ఈ ప్రాంతంలో డంప్ చేస్తున్నారని, ఇకనైనా అధికారులు స్పందించి జంతు కళేబరాలను వ్యర్థాలను కాలువల్లో కాకుండా గ్రామాలకి దూరంగా వేసేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# కళ్లు మిరుమిట్లు గొలుపుతున్న ఎల్ఇడి వెలుగులు

### నిబంధనలు గాలికి.. అధికారుల నిర్లక్ష్యం

**ప్రజాపక్షం/ఎడపల్లి:** సూర్యాస్తమయం అయిందంటే చాలు.. వాహనదారుల గుండెల్లో వణుకు మొదలవుతోంది. సాయంత్రం ఆరు గంటల తరువాత రోడ్డుపైకి రావాలంటే భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి ప్రధాన కారణం ఎదురుగా వచ్చే వాహనాల తీవ్రమైన ఎల్ఈడీ హెడ్ లైట్ల వెలుగులు, ఈ మిరుమిట్లు గొలిపే కాంతి వల్ల ఏమీ కనిపించక వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు.

### నిబంధనలు గాలికి.. అధికారుల నిర్లక్ష్యం..

గతంలో మోటార్ వాహన నిబంధనల ప్రకారం... ప్రతి వాహనం హెడ్‌లైట్ పై సగం వరకు నల్లటి పెయింట్ లేదా స్టిక్కర్ ఉండటం తప్పనిసరి. దీని వల్ల కాంతి నేరుగా ఎదుటి వ్యక్తి కళ్లపై పడకుండా ఉండేది. కానీ ప్రస్తుతం ఆ నిబంధన అమలులో ఉన్నట్లు ఎక్కడా కనిపించడం లేదు. కొత్త వస్తున్న వాహనాలన్నీ అత్యంత శక్తివంతమైన ఎల్ఈడీ లైట్లతో వస్తున్నాయి. ఈ లైట్ల వల్ల ఎదురుగా వచ్చే వాహనదారులకు కొన్ని క్షణాల పాటు కళ్లు పూర్తిగా కనబడటం లేదు. ఈ లోపే ఘోర ప్రమాదాలు జరిగి ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు.

### వాహదానుల ఆవేదన...

ఎదురుగా వచ్చే హై బీమ్ లైట్ల వల్ల రోడ్డుపై ఉన్న గుంతలు, మలుపులు కనిపించడం లేదని వాహనదారులు ఆందోళన



చేస్తున్నారు. కంపెనీ ఇచ్చే లైట్లే కాకుండా విడి మార్కెట్‌లో దొరికే అత్యంత శక్తివంతమైన ఎక్స్‌ట్రా లైట్లను కూడా చాలామంది అమర్చుకుంటున్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్నా రవాణాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు విన్పిస్తున్నాయి. సంబంధిత శాఖ అధికారులు తక్షణమే స్పందించి పాత నిబంధనను, మళ్లీ ఖచ్చితంగా అమలు చేయాలని, హెడ్ లైట్ పై భాగంలో నల్లటి స్టిక్కర్ లేని వాహనాలకు జరిమానా విధించాలని, రాత్రి సమయాల్లో ట్రాఫిక్ పోలీసులు, ఆర్టీఓ అధికారులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి అనధికారిక ఎల్ఈడీ లైట్లను తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు. అవసరం లేకున్నా హై బీమ్ వాడటం వల్ల ఎదుటివారి ప్రాణాలకు ముప్పని వాహనదారులకు అవగాహన కల్పించాలని, ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోకముందే అధికారులు స్పందించి, రాత్రి ప్రయాణాలను సురక్షితం చేయాలని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## రాజారాంపల్లిలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

**ప్రజాపక్షం/పెగడపల్లి :** మండలంలోని రాజారాంపల్లి గ్రామంలో ప్రభుత్వం పేదల కోసం నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా నిర్మించిన కొత్త ఇంటి గృహప్రవేశం కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. లబ్ధిదారులు కోరే రమకనకయ్య దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి పూజలు నిర్వహించి కొత్త ఇంటిలోకి ప్రవేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇస్లావత్ రమేష్ నాయక్, మార్కెట్ చైర్మన్ బుర్ర రాములు గౌడ్,ఉప సర్పంచ్ మహేందర్, వార్డు సభ్యులు ఇటిక్యాల కిరణ్, మార్కెట్ డైరెక్టర్లు చాట్ల విజయభాస్కర్, లింగంపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు ఐలేని వంశీధర్ రావు,శ్రీనివాస్, తిరుపతి నాయక్ ,పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుకెళ్లాలి

### ప్రిన్సిపల్ డాక్టర్ టి.పెద్దన్న

**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉమెన్ ఎంపర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మోర్తాడ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.పెద్దన్న పాల్గొని ప్రసంగించారు. మహిళలు విద్యాపరంగా సాధికారత సాధించాలని అన్నారు. మహిళలు అన్నీ రంగాల్లో ముందుకెళ్లాలని విద్యార్థులను ప్రోత్సహించారు. అలాగే మహిళా ఉద్యోగులను శాలువాలతో సత్కరించారు. మహిళా ఉద్యోగులు ప్రిన్సిపల్ చే కేక్ కట్ చేయించి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ ఎంపర్మెంట్ సెల్ కో ఆర్డినేటర్ డాక్టర్ పి.బ్యూలా, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఠాణాకలాన్ శివారులో అడవికి నిప్పు

**ప్రజాపక్షం/ఎడపల్లి:** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్, ఠాణాకలాన్ శివారుల మధ్య రహదారి పక్కన ఎల్లమ్మకుంట చెరువు వద్ద అటవీ ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో సుమారు కిలో మీటర్ల మేర అడవి అగ్ని కి ఆహుతి అయ్యింది. అడవుల్లో నిప్పు పెట్టడం వల్ల ఎదుగుతున్న చెట్లు కాలిపోవడమే కాకుండా వన్య ప్రాణులు తమ ఆవాసాలను కోల్పోతాయని అటవీశాఖ అధికారులు పేర్కొంటున్నా అడవుల్లో నిప్పు పెట్టడం మాత్రం మానడం లేదు. వంట చెరుకు కోసం, పశువుల కాపర్లు తునికాకు సేకరించే వారు తమ స్వప్రయోజనాల కోసం అడవులకు నిప్పు పెడుతున్నట్లు తెలుస్తుంది. ఆకురాలు కాలంలో చెట్ల ఆకులన్నీ రాలిపోయి ఎండిపోతాయి. దీంతో ఒకచోట నిప్పు పెడితే అడవంతా వ్యాప్తిచెంది చెట్లన్నీ దగ్ధం అవుతాయి. దీంతో ఆ అడవిలో ఉండే వన్య ప్రాణులు తమ ఆవాసాలను కోల్పోవడమే కాకుండా అక్కడ జీవించలేని పరిస్థితి నెలకొంటుంది. అంతేగాకుండా కాలిపోయి కూలిపోయే చెట్లను నరికి వంట చెరుకుగా ఉపయోగించవచ్చని నేపంతో పచ్చని అడవికి నిప్పు పెట్టి వాతావరణ కాలుష్యంను సృష్టిస్తున్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

### మహిళా వార్డు సభ్యులకు సన్మానం

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ లోకల్ ఫోర్స్ కార్యాలయం వద్ద అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ లోకల్ ఫోర్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు డల్లా సురేష్ మహాజన్ ఆధ్వర్యంలో మహిళా ప్రజాప్రతినిధులను, జీపీ కార్మికులను ఘనంగా సన్మానించారు. ఎడపల్లి గ్రామ పంచాయతీలో విశేష సేవలు అందిస్తున్న మహిళా వార్డు సభ్యులను ఈ సందర్భంగా గుర్తించి సన్మానించారు. వార్డు సభ్యులు పురం నాగశ్రీ, కందునూరి కృష్ణవేణి, మిరియాల నాగరాణి, అమీనబీ సయ్యద్‌లను శాలువాలు కప్పి పూలమాలలు వేసి గౌరవించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం ప్రత్యేకత మహిళా వార్డు సభ్యులను గ్రామ పంచాయతీ మహిళా కార్మికులతో సన్మానింపచేయడం, సమాజ సేవలో మహిళల పాత్ర వెలకట్టలేనిదని, అట్టడుగు స్థాయి నుంచి నాయకత్వ స్థాయి వరకు మహిళలు రాణిస్తున్నారని సురేష్ మహాజన్ ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు నరేందర్, వార్డు సభ్యులు ముస్తాక్, సాయి చిరుతో పాటు శంకర్ చారి, కాశిగోళ్ల గంగాదర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న స్వామి జాతర ప్రత్యేక పూజల్లో పాల్గొన్న జువ్వాడి



**ప్రజాపక్షం /మెట్‌పల్లి :** మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో నిర్వహించిన మల్లన్న స్వామి జాతర మహోత్సవం సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లన్న స్వామివారి కృపాకటాక్షాలతో ఈ ప్రాంతంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతుల పంటలు బాగా పండాలని, ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఆకుల లింగారెడ్డి.మెట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి. పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వివిధ హోదాల నాయకులు, గ్రామస్థులు. భక్తులు. పాల్గొన్నారు.